ప్రజాశక్తి
ఆదివారం 8 డిసెంబర్ 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

పల్నాడు సంపద ఇక్కడి వారికే

సిపిఎం జిల్లా మహాసభ డిమాండ్

మాట్లాడుతున్న సిహెచ్ బాబూరావు, వి.కృష్ణయ్య, గుంటూరు విజయ్‌కుమార్ తదితరులు

ప్రజాశక్తి-పల్నాడుజిల్లా/గుంటూరు జిల్లాప్రతినిధి

పల్నాడు ప్రాంతంలో ఉన్న సహజ సంపద పల్నాడు జిల్లా వాసులకే దక్కాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్.బాబూరావు అన్నారు. సిపిఎం పల్నాడు జిల్లా 25వ మహాసభలో భాగంగా శనివారం ప్రతినిధుల సభ నరసరావుపేట పట్టణం ప్రకాష్ నగర్ షాదీఖానాలో జమండ్లమూడి లింగరావు నగర్, బొల్లు శంకరరావు ప్రాంగణంలో శనివారం ప్రారంభమయ్యాయి. అధ్యక్ష వర్గంగా అనుముల లక్ష్మీశ్వరరెడ్డి, ఎస్.ఆంజనేయులు నాయక్, డి.విమల వ్యవహరించారు. బాబూరావు మాట్లాడుతూ సహజ వనరులను దోపిడీలో టిడిపి, వైసిపి దొందూ దొందేన న్నారు. ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించ కుండా కేవలం సహజవనరులను దోచుకోవ డంపైనే పాలకులు దృష్టి సారిస్తున్నారని, వీరిపై క్షేత్రస్థాయి నుంచి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడేందుకు తక్షణం పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలన్నారు. సిఎం సంతకం పెట్టినా ఇంత వరకు డిఎస్‌సి నోటిఫికేషన్ రాలేదన్నారు. విద్యార్థుల తల్లులకు తల్లికి వందనం నిధులు ఇస్తామన్న హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కోరారు. ప్రభుత్వ హాస్టళ్లలో కనీస వసతులు లేవని, జైళ్ల కంటే దుర్భరంగా ఉంటున్నాయని చెప్పారు.

ఇదిలా ఉండగా మహా సభల ప్రారంభ సూచికగా సభా ప్రాంగణంలో జెండాను సీనియర్ నాయకులు ఎవికె దుర్గారావు ఆవిష్కరించారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద ఇటీవల కాలంలో మరణించి సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పార్టీ సీనియర్ నాయకులు బొల్లు శంకరరావు, జమండ్లమూడి లింగరావుల చిత్రపటాలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, కె.హరికిషోర్, సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్, ఇతర ప్రతినిధులు పూల మాల వేసి నివాళులర్పించారు. గత మూడేళ్ల కాలంలో మృతి చెందిన సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య, సీనియర్ నాయకులు బాలకృష్ణ, పలువురు జాతీయ, రాష్ట్ర నాయకులతో పాటు జిల్లాకు చెందిన సిపిఎం సభ్యులు దుగ్గి పెద వెంకటేశ్వర్లు, పులిపాటి వెంకటేశ్వర్లు, చనిమెల్ల పుల్లారెడ్డి,

▸ 2లో

నివాళులర్పిస్తున్న నాయకులు

17న ఎయిమ్స్ స్నాతకోత్సవానికి రాష్ట్రపతి

ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమీక్ష, పరిసరాల పరిశీలన

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) ప్రథమ స్నాతకోత్సవానికి ఈనెల 17వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొంటున్న నేపథ్యంలో చేపట్టవలసిన ఏర్పాట్లపై ఎయిమ్స్ అడ్మినిస్ట్రేటివ్ విభాగం సమావేశ మందిరంలో శనివారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ లోటు పాట్లు ఏమీ లేకుంటా ఏర్పాట్లు చేయాలని, రాష్ట్రపతితో పాటు రాష్ట్రం నుండి అతి ముఖ్యులు కూడా పాల్గొంటున్నందున భద్రత ఏర్పాట్లను పకడ్బందీగా ఉండాలని చెప్పారు. రాష్ట్రపతి మంగళగిరి ఎయిమ్స్‌లోకి వచ్చే, వెళ్లే రూట్లను పరిశీలించారు. స్నాతకోత్సవంలో పట్టాలు పొందినవారు రాష్ట్రపతితో ఫొటో సెషన్ ప్రాంతాన్ని పరిశీలించారు. కార్యక్రమం జరిగే ప్రధాన ఆడిటోరియంను, అందులో పాల్గొంటున్న వారి వివరాలను ఎయిమ్స్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమానికి అవసరమైన పబ్లిక్ అడ్రసు సిస్టమ్, ఎల్‌ఈడిలను ముందస్తుగానే అమర్చి వాటి కండిషన్లను సరిచూసుకోవాలన్నారు. విఐపీలు , అధికారులు ప్రముఖుల వాహనాల పార్కింగ్ ఏర్పాట్లపై సూచనలు చేశారు. ఎయిమ్స్ డిప్యూటీ డైరెక్టర్ శశికాంత్, అకాడమీ డీన్ శ్రీమంతకుమార్ దాస్, పిఆర్ఒ డాక్టర్ వంశీక్రిష్ణ, సూపరింటెండెంట్ ఇంజినీర్ ఆర్‌కె.సిన్హా, డిసిహెచ్ఎస్ మయానా మజీదాబి, ఆర్ అండ్ బి ఇఇ విశ్వనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

కేంద్ర మంత్రికి డ్రైవర్ల వినతి

- భారతీయ న్యాయ సంహిత చట్టం అమలును నిలిపేయాలని విన్నపం
- సమస్యను పార్లమెంటులో ప్రస్తావిస్తానని మంత్రి హామీ

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

దేశవ్యాప్తంగా మోటార్ ఆటో, ట్రాలీ డ్రైవర్ల మెడపై ఉరితాడుగా ఉన్న భారతీయ న్యాయ సంహిత-2023 చట్టం అమలును వెంటనే నిలిపివేయాలని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు ఏపీ ఆటోట్రాలీ డ్రైవర్స్ (సిఐటియు) యూనియన్ విన్నవించింది. ఈ మేరకు కుంచనపల్లి జయభేరి అపార్ట్మెంట్స్ కార్యాలయంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి, సమాచార, ప్రసారాల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను నాయకులు శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక మంది యువత ఉన్నత చదువులు చదువుకొని, ఉద్యోగ అవకాశాలు లేక ఆటోలు, ట్రాలీ ఆటోలు నడుపుతూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. ప్రమాదవశాత్తు అనుకోని విధంగా ఏదైనా ప్రమాదం జరిగితే, మనిషి చనిపోతే, వాహనం నడిపే డ్రైవర్లు వాహనం నిర్లక్ష్యంగా నడిపారని, పారిపోయాడనే సాకుతో పదేళ్ల జైలు శిక్ష, రూ.10 లక్షల జరిమానా విధించే విధంగా భారతీయ న్యాయ సంహిత 2023 చట్టం తీసుకురావడం వలన మోటార్ వాహనాల డ్రైవర్లు కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని వివరించారు. లారీ, ఆటో, జీపు, బస్ డ్రైవర్లుగా, క్లీనర్లుగా పనిచేస్తూ కొంతమంది ఫైనాన్స్ తీసుకొని జీవనోపాధి కోసం మోటార్ వాహనాలు నడుపుతున్నారని, ఒకవైపున పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి, రవాణా రంగం కుదేలవుతున్న తరుణంలో ఫైనాన్స్ అప్పులు కట్టుకోలేక, రవాణా రంగం పూర్తిగా సంక్షోభంలో ఉందని తెలిపారు. లక్షలాది మంది డ్రైవర్లు ఉపాధి కోల్పోయే ఈ చట్టం అమలును నిలిపివేయాలని, పార్లమెంట్లో చర్చించాలని మంత్రిని నాయకులు కోరారు. ఈ సమస్యను పార్లమెంటులో ప్రస్తావిస్తానని మంత్రి హామీనిచ్చారు. కార్యక్రమంలో రామకృష్ణారావు, నవీన్, ఎస్‌కె.సత్తార్, వై.కొండలు, హనుమంతరావు, ఎస్.కె కాసిం పాల్గొన్నారు.

మేడికొండూరు పాఠశాలలో కేంద్రమంత్రి, కలెక్టర్ తదితరులు

యడ్లపాడు మండలం ఉన్నవ పాఠశాలలో పల్నాడు బహుమతులు ఇస్తున్న పల్నాడు కలెక్టర్

మీ జీవితాలకు మీరే నిర్మాతలు, నిర్దేశకులు

మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌లో విద్యార్థులకు కేంద్ర సహాయ మంత్రి ఉద్బోధ

ప్రజాశక్తి - మేడికొండూరు

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాభోదన అందించటంతో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పాఠశాలలో మెగా పెరెంట్స్, టీచర్స్ సమావేశంను ఏర్పాటు చేసిందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివారం మేడికొండూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో మంత్రితోపాటు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. మొదట పాఠశాలలో తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు నిర్వహించిన టగ్ ఆఫ్ వార్ పోటీలను పరిశీలించారు. ఈ సంధర్భంగా జరిగిన సభలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ అనుభవం, అవగాహనతో ముందంజలో ఉన్న స్కూళ్లను ప్రోత్సహించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఒక ర్యాంకింగ్ పద్ధతిని ఏర్పాటు చేసిందన్నారు. తద్వారా విద్యార్థులకు, టీచర్లకు ఒక ఆరోగ్యకరమైన వాతావరణం, పోటీతత్వం నింపడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు వెళ్ళితే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు దిశ నిర్దేశం చేస్తు నడిపిస్తారని, నడవాల్సింది మాత్రం విద్యార్థులే అని, మీ జీవితానికి నిర్మాత అయినా, మార్గదర్శి

▸ 2లో

మీ జీవితాలకు మీరే నిర్మాతలు, నిర్దేశకులు

(మొదటి పేజీ తరువాయి)

అయినా మీరే కావాలి అన్నారు. విద్య ద్వారానే ఉన్నత స్థితికి వెళ్ళవచ్చని చెప్పారు. అల్లరి చేసే విద్యార్థులని అంతరిక్ష పరిశోధకులుగా, పరీక్షలు అంటే భయపడే వారిని ప్రొఫెసర్లుగా, చదువు అంటే చెమటలు పట్టే వారిని చరిత్రకారులుగా ముందుకు నడిపించగలిగే శక్తివంతులు ఉపాధ్యాయులు అన్నారు. తల్లిదండ్రులు ఎంత బిజీగా ఉన్నా సరే పిల్లల కోసం కచ్చితంగా కొంత సమయం కేటాయించాలి. అప్పుడే మీ పిల్లల నడత నడవడిక ఎలా ఉన్నాయో తెలుస్తుందన్నారు. టీచర్లు కూడా విద్యార్థుల బలం, బలహీనతలపై దష్టి పెట్టి, వారిలోని ప్రతిభను, కళలను పదును పెట్టడంలో తోడ్పడాలన్నారు. కేవలం పుస్తకాల నుంచే గాక గుండె లోతుల నుంచి ఉపాధ్యాయులు పాఠాలను నేర్పగలిగితే విద్యార్థుల భవిష్యత్తు బంగారుమయం అవుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో 1064 ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు జరిగాయన్నారు. ప్రాథమిక విద్య విద్యార్థులకు పునాది వంటిదని, ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధతో పాఠశాలల్లో మనబడి మన భవిష్యత్తు కార్యక్రమం ద్వారా పూర్తిస్థాయిలో మౌలిక సౌకర్యాలు కల్పిస్తుందని చెప్పారు. పాఠశాల విద్యా బోధన, ఫలితాలు సాధనకు, మౌలిక సౌకర్యాలపై ప్రభుత్వం పాఠశాలకు ఫైవ్ స్టార్ రేటింగ్ ఇస్తుందన్నారు. మేడికొండూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విద్యాబోధన ఫలితాల సాధనలో సింగల్ స్టార్, మౌలిక సౌకర్యాలు 3 స్టార్ వచ్చిందన్నారు. ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ విధ్యార్థులను ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఇటీవల పొన్నెకల్లు పాఠశాలలో ఉపాధ్యాయుల పర్యవేక్షణ లోపంతో విద్యార్థి మృతి చెందారని చెప్పారు. గ్రామస్తులు పాఠశాలలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలకు రూ.50 వేలు వితరణ

ప్రజాశక్తి-తాడేపల్లి : రాజధాని ముఖద్వారమైన ఉండవల్లిలోని 4 అంగన్వాడీ కేంద్రాలకు అదే గ్రామానికి చెందిన అమ్మ ఫౌండేషన్ అధినేత జొన్న శ్రీనివాస్ విద్యుత్ సౌకర్యం కల్పించడానికి 50 వేల రూపాయలు సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ల ఉపాధ్యాయులు శ్రీనివాసు ను ప్రత్యేకంగా అభినందించారు. గతంలో కూడా శ్రీనివాస్ అనేక సేవా కార్యక్రమా లో గ్రామంలో తన సేవా నిరితినిచాటు కున్నారు.

ప్రభుత్వ పాఠశాలల అవసరంపై నాటకం

ప్రజాశక్తి - పెదనందిపాడు : కాకుమాను ప్రాథమిక పాఠశాలలో శనివారం మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధిగా ప్రముఖ పారిశ్రామిక వేత్త కారుమంచి ప్రసాదుబాబు హాజరయ్యారు. ప్రభుత్వ స్కూల్స్ గొప్పదనాన్ని అక్కడ ఉపాధ్యాయులు గురించి వివరించారు. పిల్లల్ని అందర్నీ ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలన్నారు. సమావేశంలో విద్యార్థులచే ప్రభుత్వ పాఠశాల మరియు ప్రైవేట్ పాఠశాలల మధ్య తేడాలను, ప్రభుత్వ పాఠశాల యొక్క ఆవశ్యకత గురించి ఒక ఆంగ్ల నాటక రూపంలో ప్రదర్శించారు.

పాఠశాలల అభ్యున్నతికి పూర్వ విద్యార్థులు సహకరించాలి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పూర్వ విద్యార్థులు స్వచ్చంద సంస్థలు పాఠాశాలల అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు. మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రుల కమిటీ సమావేశాలు జరిగాయి. సత్తెనపల్లి సుగాలీకాలనీ, నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమావేశాల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. సర్పంచ్ బలిజేపల్లి రమాదేవి, తల్లిదండ్రులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పసుమర్రులోని శ్రీ మద్ది కామయ్య జెడ్‌పి పాఠశాలలో సమావేశం సందర్భంగా పలు పోటీలూ నిర్వహించారు. హెచ్‌ఎం వై.హనుమంతరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మద్ది లక్ష్మయ్య కంపెనీ డైరెక్టర్ మద్ది వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా మాట్లాడారు. 150 దేశాల కరెన్సీ నోట్లు, నాణేలతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఎంఇఒ కె.లక్ష్మీ, ఎస్‌ఎంసి చైర్మన్ కోటా సుదర్శన్‌రావు, వైస్ చైర్మన్ షేక్ గౌసియా, పూర్వ విద్యార్థుల సంఘ నాయకులు గద్దె హరిబాబు పాల్గొన్నారు.

స్థానిక గిరిజన గురుకుల పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పట్టణ ఎస్సై డి.చెన్నకేశవు మాట్లాడుతూ విద్యార్థులకు డ్రగ్స్ గురించి, సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.శ్రీను నాయక్ మాట్లాడుతూ కమ్మవారిపాలెం పాఠశాలకు 5 ఎకరాల స్థలంతో పాటు నిర్మాణం చేసుకునేందుకు రూ.14 కోట్లు ప్రభుత్వం కేటాయించిందన్నారు. హెచ్‌ఎం ఎం.కుమారి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలన్నారు. మహిళా పోలీస్ రమ్య, వార్డెన్ రామారావు పాల్గొన్నారు.

పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా లేకుంటే ఎన్నో అనర్థాలు జరుగుతాయని అర్బన్ సీఐ పి.రమేష్ అన్నారు. పండరిపురంలోని భారతరత్న ఇందిరా గాంధీ హైస్కూల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. గారాబాలు చేసి అతి ప్రేమ చూపించి పిల్లల చెడు స్నేహాలు కదలికలను గాలికి వదిలేస్తే తర్వాత ఎన్ని చేసినా ఉపయోగం ఉండదన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని చెప్పారు. రాత్రి సమయాల్లో పిల్లల్ని బయటకు రానివ్వొద్దన్నారు.

ప్రజాశక్తి - కారంపూడి

మండల కేంద్రమైన కారంపూడిలోని బ్రహ్మనాయుడు జెడ్‌పి పాఠశాల పరిసరాలు, తరగతి గదులను తల్లిదండ్రులు పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం రుచి చూశారు. అనంతరం తల్లిదండ్రులకు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. హెచ్‌ఎం అనంత శివ, ఎస్‌ఎంసి చైర్మన్ బాలునాయక్, సర్పంచి సరస్వతి బాలు నాయక్, టిడిపి నాయకులు పి.అంజయ్య, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు మోదిన్స, నాగలక్ష్మి, హసీనా, పద్మ పాల్గొన్నారు. ఒప్పిచర్ల జెడ్‌పి పాఠశాలలో తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు, తాడు ఆటలు నిర్వహించారు. హెచ్‌ఎం విజయ లలిత, సర్పంచ్ పుష్పలత శివరామ్ విద్యాకమిటి చైర్మన్ రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- మాచర్ల

విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యమని ఎమ్మెల్యేజూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్మారు. మాచర్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు

రామారావు అధ్యక్షతన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ జరిగినది. ఎమ్మెల్యేతోపాటు మున్సిపల్ చైర్ పర్సన్ పోలూరి నరసింహారావు హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలను విధిగా పాఠశాలలకు పంపించాలని, గైరు హాజరు కాకుండా చూడాలని చెప్పారు. ఉపాధ్యాయులు కూడా బడికిరాని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి బడికి వచ్చే విధంగా చూడాలన్నారు. రాబోయే రోజుల్లో పాఠశాలలకు కావలసిన అన్ని రకాల మౌలిక వసతులను తప్పనిసరిగా కల్పిస్తామని, రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు బాగా చదివి నూరు శాతం ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, మాజీ డిప్యూటీ డిఎఒ గాదె రామకృష్ణారావు, ఎంఇఒ ఎ.సురేష్, పాఠశాల అభివృద్ధి కమిటి ఛైర్మన్ మాచర్ల రాజు, వైస్ చైర్మన్ నాగలక్ష్మీ, టిడిపి నాయకులు ఎనుముల కేశవరెడ్డి, కోమెర దుర్గారావు, బాణవత్ వజ్రం నాయక్ పాల్గొన్నారు. పట్టణంలోని జెడ్‌పి బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం షేక్ సకీనా అధ్యక్షతన సమావేశం జరిగింది. మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు మాట్లాడారు. పాఠశాలలో బాలికలకు కుట్లు అల్లికలకు శిక్షణ ఇస్తున్నారని తెలుసుకొని కుట్టు మిషన్ కొనుగోలుకు రూ.5 వేలు విరాళంగా అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు రంగోలి మరియు టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. విద్యా కమిటీ చైర్మన్ ఉప్పుతోళ్ల దుర్గా మల్లేశ్వరి, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, నాగరాజు, విశ్వనాథం, ప్రసాదు, నాగార్జున రాజు, ఉషారాణి, బాలనాగమ్మ, కొమెర దుర్గారావు, కౌన్సిలర్ గట్ల కోటిరెడ్డి అరుణ పాల్గొన్నారు. పట్టణంలోని వీరభద్రపురం మండల పరిషత్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల (నెహ్రూనగర్)లో సమావేశానికి ప్రిన్సిపల్ గాదే కిరీటిరెడ్డి అధ్యక్షత వహించారు. నాగుల్ మీరా, గట్ల కోటిరెడ్డి, ఎస్‌ఎంసి చైర్మన్ కొమర శాంత కుమారి, కొమర శివ, దస్తగిరి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం యలమంద జెడ్‌పి పాఠశాలలో సమావేశం నపిర్వహిచంగా ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, డాక్టర్ కడియాల వెంకటేశ్వర్లు, డాక్టర్ పువ్వాడ సూర్యనారాయణ, తాండవ కృష్ణ హాజరయ్యారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తల్లిదండ్రుల పాత్ర కీలకమని టిడిపి మండల అధ్యక్షులు ఎ.రమేష్, తహశీల్దార్ దానియేలు, ఎంపిడిఒ రామకృష్ణ, ఎంఇఒ సత్యనారాయణ, ప్రత్యేకాధికారి ధనలక్ష్మి అన్నారు. మండలంలోని పలు పాఠశాలల్లో సమావేశాలకు వీరు హాజరయ్యారు. హెచ్‌ఎంలు కె.వెంకటరమణ, మాట్లాడారు.

ప్రజాశక్తి - రెంటచింతల : చదువు అంటే కేవలం పుస్తకాలు మాత్రమే కాదని బహుముఖ రంగాల్లో రాణించాలని భావంతో పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహించినట్లు అధికారులు చెప్పారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించారు. ఎంఈఓ శివనాగేశ్వరరావు, సర్పంచులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల : ఉపాధ్యాయులు,తల్లిదండ్రుల చొరవతో విద్యార్థులకు మెరుగైన భవిష్యత్ అందించవచ్చునని విద్యాకమిటి నిర్వాహకులు అన్నారు. పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జెడ్‌పి పాఠశాలలో సమావేశం నిర్వహించగా హెచ్ం ధనలక్ష్మీ అధ్యక్షత వహించి మాట్లాడారు.

పల్నాడు సంపద ఇక్కడి వారికే

మొదటిపేజీ తరువాయి

ఎస్.మురహరిరాజు, బుంగా నాగేశ్వరరావు, గుంజరి ఏసు, పారేళ్ళ సాంబయ్య, లాల్ అహమ్మద్, ఎస్ పెదరాజారావు, దుగ్గి ఆంజనేయులు, జాగర్లమూడి నారాయణలతో మొత్తం 32 మందికి మహాసభ సంతాపం తెలిపింది. ప్రజా నాట్యమండలి కళాకారులు విప్లవ గేయాలు ఆలపించారు. సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు, వై.రాధాకృష్ణ, జి.రవిబాబు, సిపిఎం పట్టణ కార్యదర్శి డి.శివకుమారి, 1వ, 2వ పట్టణ కార్యదర్శిలు షేక్.సిలార్ మసూద్, సయ్యద్ రబ్బాని, నాయకులు గద్దె ఉమశీ, జి.మల్లీశ్వరి, డి.విమల, బాలకృష్ణ, మస్తాన్‌వలి, కె.రామారావు, టి.శ్రీను, హనుమంతరావు, హనుమంతరెడ్డి, బి.వెంకటేశ్వర్లు, పి.వెంకటేశ్వర్లు, మహేష్, కె.నాగేశ్వరరావు, సూరిబాబు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలపై చిన్నచూపు తగదు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించేందుకు ముందుకు రావాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించి ఐఏఎస్ కి ఎంపికైన పలువురి స్ఫూర్తి ప్రదాతలను ఆదర్శంగా తీసుకోవాలని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక శారద విద్యానికేతన్ ప్రాంగణంలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ నేడు ప్రైవేట్ విద్యా సంస్థలు ర్యాంకుల వేటలో పడి కోళ్ళ ఫారాలను తలపిస్తున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను కేవలం మార్కుల కోసమే చదివించకుండా వారి మనోవికాసానికి తోడ్పడాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఉంటారని, తమ పిల్లలను అక్కడ చేర్పించగలిగితే ఆర్థిక భారం నుండి విముక్తి పొందవచ్చు అని తెలిపారు. గత 102 సంవత్సరాలుగా శారద విద్యానికేతన్ విలువలతో కూడిన విద్యను అందిస్తూ ఎందరినో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిందని వారు పేర్కొన్నారు. సభకు అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్ ఉషారాణి ప్రసంగిస్తూ గత సంవత్సరం పదవ తరగతిలో శారద విద్యానికేతన్ 98 శాతం ఉత్తీర్ణతను సాధించిందని తెలిపారు, అదే ఉత్సాహాన్ని కొనసాగిస్తూ ఈ ఏడాది నూరు శాతం ఫలితాలు సాధించగలమనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి కోటిరత్నం ప్రసంగిస్తూ విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, గురువులపై ఉందని పేర్కొన్నారు. నేస్తం సహ వ్యవస్థాపకులు టి. ధనుంజయ రెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 43 వేల ప్రభుత్వ విద్యాలయాల్లో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించడం శుభ పరిణామం అని, ప్రభుత్వ విద్యాలయాల అభివద్ధికి ఇది నాంది కాబోతుందని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ అధికారి టి. శ్రీనివాస్, జి శ్రీనివాసరావు, రాజేష్ రోషన్, వి. హేమ ప్రసంగించారు.ఆటల పోటీలలో విజేతలుగా నిలిచిన పేరెంట్స్ కు అతిథులు, సిబ్బంది చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

కెవిఆర్ జెడ్‌పి పాఠశాలలో వేడుకగా ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - తుళ్లూరు

శనివారం స్థానిక కెవిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల పూర్వ విద్యార్థులు, దాతలు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గద్దె మంగయ్య (సెక్రటరీ,ఆర్ వి ఆర్ ఆర్ ఎడ్యుకేషన్ కాలేజ్ గుంటూరు) రావెల సాంబశివరావు (రిటైర్డ్ రిజిస్ట్రార్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ) డాక్టర్ వజ్జా రంగారావు (రిటైర్డ్ హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్, జియాలజీ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ) నన్నపనేని సదాశివరావు (వైస్ ప్రెసిడెంట్ నాట్కో ఫార్మా హైదరాబాద్) దామినేని శ్రీనివాసరావు మాజీ జెడ్పిటిసి సభ్యులు, సిఐ గంగా వెంకటేశ్వర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వసుంధర, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ నేలపాటి విజయ,వైస్ చైర్మన్ తాడికొండ ప్రసాద్ పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకొని ఉపాధ్యాయుల మార్గనిర్దేశంతో చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని వక్తలు ఆకాంక్షించారు. విద్యార్థుల తల్లులు రంగోలి,తండ్రులు టగ్ అఫ్ వార్ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులచే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. పాఠశాలలో స్కౌట్ యూనిట్‌ను నన్నపనేని సదాశివరావు లాంఛనంగా ప్రారంభించారు. సదాశివరావు టిటిడి బోర్డు సభ్యులుగా నియమించబడిన సందర్భంగా ఆయనను సన్మానించారు.

నేడు గాదె సుబ్బారెడ్డి సంస్మరణ సభ

హాజరుకానున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు పుణ్యవతి

ప్రజాశక్తి-తాడేపల్లి

సిపిఎం నాయకులు, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు గాదె సుబ్బారెడ్డి సంస్మరణ సభ ఆదివారం సిఎస్ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నామని సిపిఎం నాయకులు తెలిపారు. నవంబర 30వ తేదీన గుండెపోటుతో హఠాన్మరణం చెందిన పిఎన్ఎం నేత సుబ్బారెడ్డి సంస్మరణ సభ ఆదివారం ఉదయం 10 గంటలకు తాడేపల్లి బైపాస్ రోడ్డులో ని సిఎస్ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యు లు ఎస్ పుణ్యవతి,సిపిఎం రాష్ట్ర పూర్వ కార్యదర్శి పి మధు తదితరులు పాల్గొంటారని తెలిపారు.

ఉర్దూ బాలికోన్నత పాఠశాలలో ఘనంగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక చౌత్రా సెంటర్‌లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో శనివారం మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. తల్లిదండ్రులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథిగా సమగ్ర జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి పాల్గొని తల్లిదండ్రుల్ని

అభినందించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ సమావేశం తల్లిదండ్రులకు పాఠశాలపట్ల ఆసక్తిని రేకెత్తించిందని అన్నారు. మున్సిపల్ కార్యాలయ పి.ఓ రామారావు మాట్లాడుతూ ప్రభుత్వం మంచి లక్ష్యంతో నిర్వహించటం అభినందనీయం అన్నారు. పేరెంట్స్ కమిటీ తరఫున సలీం, దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తల్లిదండ్రులకు పాఠశాల పట్ల ఎంతో స్నేహపూర్వక సంబంధం కొనసాగడానికి ఈ సమావేశం దోహదపడుతుందని అన్నారు. డిప్యూటీ మేయర్ సజీలా విజేతలైన తల్లిదండ్రులకు బహుమతులు అందజేశారు. సందర్భంగా 2013లో పాఠశాల ఆర్చి దాత వై.కోటేశ్వరావును అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ దుర్గ, వైస్ చైర్మన్ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు :తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాల ద్వారా విద్యారంగంలో నూతన ఒరవడికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. శనివారం రైలుపేటలోని గొలుసు కొండలరావు నాంచారమ్మ మున్సిపల్ హైస్కూల్, జలగం రామారావు మున్సిపల్ హైస్కూల్లో జరిగిన టీచర్స్, పేరెంట్స్ సమావేశాల్లో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ సమావేశాల ద్వారా తల్లిదండ్రులకు పాఠశాలతో అనుబంధం పెరుగుతుందన్నారు. పిల్లల చదువు, పాఠశాల వాతావరణాన్ని ప్రత్యక్షంగా పరిశీలించే అవకాశం కలుగుతుందన్నారు. డిప్యూటీ మేయర్ షేక్.సజిలా మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారి కోసం సమయం కేటాయించాలని అన్నారు. కార్యక్రమంలో తూర్పు డిఎస్పీ అబ్దుల్ అజీజ్ స్థానిక కార్పొరేటర్ పి.సమత, పాఠశాలల హెచ్ఎంలు సుధారాణి, ప్రమీల రాణి, పేరెంట్స్ కమిటి చైర్మన్లు ఫర్హానా, వెంకటే శ్వరరావు, డిప్యూటీ కమిషనర్ డి.శ్రీనివాసరావు, బాలజిబాష తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతలు అందజేశారు.

పురపాలక సంఘ కార్యాలయము, పొన్నూరు.

బహిరంగ వేలం ప్రకటన

ఆర్. ఓ. సి. నెం:39/2020/ఏ1 **తేదీ: 07-12-2024.**

పొన్నూరు పురపాలక సంఘమునకు చెందిన (1) శ్రీ రాజీవ్ గాంధీ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందు ఖాళీగా ఉన్న షాపు నెం:1 మరియు శ్రీమతి ఇందిరా గాంధీ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందు ఖాళీగా ఉన్న షాపు నెం:10, 19ఎ మరియు 19బి లను గుంటూరు జిల్లా గజిట్ నోటిఫికేషన్ నెం:10, తేది: 20-01-2020 లోని నియమనిబంధనలు అనుసరించి 3 సంవత్సరముల కాలమునకు లీజుకు ఇచ్చుటకు గాను తేది:16-12-2024 సోమవారం ఉదయం 11:00 గం. లకు పురపాలక సంఘ కార్యాలయము నందు శ్రీయుత కమిషనర్ గారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును.

గమనిక: వేలం షరతులను మరియు వివరములను పురపాలక సంఘ కార్యాలయము పనిచేయు వేళల యందు రెవెన్యూ విభాగములో తెలుసుకొనవచ్చును.

సం/- యం. రమేష్ బాబు, కమిషనరు,
పొన్నూరు పురపాలక సంఘం.

LAKSHMI NARASIMHA COLLEGE OF EDCATION

(Recognised by NCTE, Govt of A.P & Affiliated to ANU
OLD POLICE STATION, VARAKATTA, Narasaraopet Mandal, Palnadu Dist.(A.P)-522601
Ph. No. Cell:08647-223306, 9866804185

NOTIFICATION FOR - CAT 'B' & SPOT ADMISSIONS
EDCET Code:LNNP

Application are invited from eligible candidates for the academic year 2024-26 under Management seats Category B & SPOT admission seats into B.ED Course. Application forms can collect from College Office.

Last date of Admission - 13-12-2024,
Narasaraopet **PRINCIPAL**

PUJITHA COLLEGE OF EDCATION

(Recognised by NCTE, Govt of A.P & Affiliated to ANU
Door No.6-42, RAVIPADU-522601, Narasaraopet Mandal,
Palnadu Dist.(A.P) Ph. No. Cell:9866575360, 9642531948

NOTIFICATION FOR - CAT 'B' & SPOT ADMISSIONS
EDCET Code:PCNG

Application are invited from eligible candidates for the academic year 2024-26 under Management seats Category B & SPOT admission seats into B.ED Course. Application forms can collect from College Office.

Last date of Admission - 13-12-2024,
Narasaraopet **PRINCIPAL**
07-012-2024

AM REDDY COLLEGE OF EDCATION

(Recognised by NCTE, Govt of A.P & Affiliated to ANU
ATLURI MASTAN REDDY NAGAR, PETLURIVARIPALEM 522601, Narasaraopet Mandal, Palnadu Dist.(A.P) Ph. No. Cell:9642531948, 9052313222

NOTIFICATION FOR - CAT 'B' & SPOT ADMISSIONS
EDCET Code:AMRN

Application are invited from eligible candidates for the academic year 2024-26 under Management seats Category B & SPOT admission seats into B.ED Course. Application forms can collect from College Office.

Last date of Admission - 13-12-2024,
Narasaraopet **PRINCIPAL**
07-12-2024

INTEGRATED SPECIAL EDUCATION B.Ed (HI)

(Recognised by RCI), Govt of A.P & Affiliated to ANU
Vallapacheruvu Road, Pedda Cheruvu, Narasaraopet, Palnadu Dist.
Cell No: 9642531948, 6304731991

NOTIFICATION FOR - CAT 'B' & SPOT ADMISSIONS
EDCET. Code: ISEN

Application are invited from eligible candidates for the academic year 2024-26 under Management seats Category B & SPOT admission seats into Special B.Ed (HI) Course. Application forms can collect from College Office.

Last date of Admission - 13-12-2024,
Narasaraopet **PRINCIPAL**
07-12-2024

GENERAL NOTICE

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (SENIOR DIVISION) ::GUNTUR
S.O.P No. 84 / 2024

BETWEEN :
1)Murikipudi Mary, W/o. Gandhi(Late), 2)Murikipudi Chinna, S/o. Gandhi(Late), 3)Murikipudi Deepak, S/o. Gandhi(Late),4)Jinju Deva Karuna,W/o. John, 5) Cherukupalli Hepsi, W/o.Ramesh. All are R/o. D.No.7-6-696, Sanjeevaiah Nagar, 2nd Line, Guntur ....Petitioners

And

1)Indian Oil Corporation Limited, Marketing Division, Southern Region, 'Indian Oil Bhavan' 139, Uthamar Gandhi Road, (Nungambakkam High Road) Chennai-600034. 2)Murikipudi Venkata Rao, S/o. Salmon, R/o. D.No. 7-6-696, Sanjeevaiah Nagar, 2nd lane, Guntur .....Respondents

పై నెంబరు యస్.ఓ.పి.పిటీషనులోని పిటీషనర్లు లేటు సలోమాన్ మరియు గాంధీల యొక్క డెత్ బెనిఫిట్స్‌ను 1వ రెస్పాండెంటు కంపెనీ వారి వద్ద నుండి పొందుటకు వారసత్వ సర్టిఫికేట్ కొరకు దాఖలు చేయగా సదరు పిటీషనులో ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు వగైరాలు ఉన్నచో తెలుపుకొనవలసినదిగా కోరుచూ శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తం **ది.27-12-2024**కి వాయిదావేసినారు. కావున ఆక్షేపణలు ఉన్న వారు వాయిదా రోజు **ఉ.గం.10-30ని.**లకు పై కోర్టు వారి యెదుట స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరై వారికి గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:27-12-2024

రావి కోటేశ్వర రావు
పిటీషనర్లు తరపు అడ్వకేట్, గుంటూరు, సెల్:9885751263

NOTICE

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (SENIOR DIVISION) ::GUNTUR
E.P. No. 21 / 2023 in O.S. No. 469 / 2015

BETWEEN :
1)Sure Subrahmanyam ....DHR

And

Mekathoti Souramma and Others ....JDR's

To,
JDR-4:Kamatham Ananda Kumari,D/o.Late Prakasa Rao,
JDR-5:Turaka Vijaya Kumari, D/o. Late Prakasa Rao,
JDR-6:Cherra Donda Kumari,D/o. Late Prakasa Rao,
JDR-7:Sriratha Rani,D/o. Late Prakasa Rao, All are R/o.Malapalli, Ankireddypalem Vilalge, Guntur Rural Mandal, Guntur Dist.

పై నెంబరు ఇ.పి.లో 4 నుండి 7వ జె.డి.ఆర్స్ అయిన మీకు పై కోర్టువారి నుండి నోటీసులు పంపిననూ ముట్టనందున మీకు నోటీసు నిమిత్తం పేపరు పబ్లికేషన్‌ద్వారా తెలియ జేయమని కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పైన ఉదహరించిన జె.డి.ఆర్స్ **ది.26-12-2024**న **ఉ॥గం॥10-30ని॥**లకు పై కోర్టు వారిఎదుట స్వయంగా గాని, మీ ప్లీడరుగారి ద్వారా గాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపు కొనవలసినది. లేని యెడల శ్రీ కోర్టువారిచే మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది : 26-12-2024

యం.ఏ. షరీఫ్,
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది, రైలుపేట, గుంటూరు, సెల్: 9394152228

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

E.P.No.10/2020
In
O.S.No.11/1997

1.గూడా రాజసులోచన & ఇతరులు ..డి.హెచ్.ఆర్స్
Vs
1.యలవర్తి సత్యవతి & ఇతరులు ... జె.డి.ఆర్స్

ప్రకటన.

To
గుళ్ళాపల్లి చిట్టెమ్మ W/o కోటయ్య, (J.D.R-6)
ఆర్.టి.సి.కాలనీ,చిలకలూరిపేట టౌన్ & మండలం,
గుంటూరు (old) పల్నాడు జిల్లా (New).

జిల్లా కోర్ట్, ఓంగోలు పైలు A.S.నెంబరు 152/2009 ఉత్తర్వులు మేరకు తేది 11-11-1993 విక్రయ అగ్రిమెంట్ షరతుల ప్రకారం రిజిష్టర్లు విక్రయ దస్తావేజును ఎక్జుక్యూట్ చేయమని దాఖలు చేసిన పై నెంబరు ఇ.పి.లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ మీరు దురుద్దేశ్య పూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందువలన మీకు పై నంబరు ఇ.పి. లో నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టువారు జారీ చేసి మీ హాజరు నిమిత్తం ఈ ఇ.పిను తేది. 03-01-2025 నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదిన ఉదయం గం.10-30 ని.లకు కోర్టువారి ఏదుట స్వయముగాగాని వకీలు ద్వారాగాని హాజరయి ఇ.పి.లో మీ ఆక్షేపణలను తెలియజేయవలేను.లేని ఏడల పై ఇ.పి.ను మీపరోక్ష మందు తీర్మానించెదరని తెలియల జేయడమయినది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //

వజ్రాల అంజిరెడ్డి,
మారం శ్రీనివాసరావు,
తాడికొండ ప్రసాద్ బాబు.
వాది తరుపు న్యాయవాదులు. అద్దంకి

సొంత ఇంటికే నిప్పు

ప్రజాశక్తి -తాడేపల్లి

మద్యం మత్తులో భార్యతో గొడవపడ్డమే గాక తాను ఇంట్లో ఉండి సొంత ఇంటికి నిప్పు పెట్టుకున్న ప్రబుద్ధుడి నిర్వాకం శనివారం రాత్రి తాడేపల్లి నులకపేటలోని రామయ్య కాలనీలో జరిగింది. ప్రత్యక్ష సాక్షి ఉపేంద్ర, మున్సిపల్ ఇంజనీరింగ్ వాటర్ వర్క్స్ విభాగం సిబ్బంది సోలా ఆంజనేయులు తెలిపిన వివరాలు. రామయ్య కాలనీలో నివాసం ఉంటున్న బుడే బాబు తాగి వచ్చి భార్యతో గొడవ పడ్డాడు. భార్య, పిల్లలు బయటికి వెళ్లిన సమయంలో తాను ఇంట్లో గడిబెట్టుకొని ఇంటికి నిప్పు పెట్టుకున్నాడు. ఇంట్లో నుండి పొగలు రావడం గమనించి సమీపంలో ఉన్న ఉపేంద్ర తలుపులు బద్దలు కొట్టి బుడే బాబును రక్షించాడు. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఫైర్ స్టేషన్ సిబ్బంది సకాలంలో చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది సోలా ఆంజనేయులు పైప్ లైన్ వదిలి మంటలు విస్తరించకుండా చూడగలిగారు. దీంతో పెను ప్రమాదం తప్పింది.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి పట్టణ పరిధిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ సమీపంలోని ఎంఎస్ఎస్ నగర్ రోడ్డులో శనివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రత్నాల చెరువు చెందిన నలుగురు యువకులు మద్యం సేవించి కారు వేగంగా నడుపుతూ ఎమ్మెస్ఎస్ నగర్ రోడ్డులోప్రమాదానికి గురయ్యారు. కారు నాలుగు చోట్ల పల్టీలు కొట్టింది. దీంతో కారులో ఉన్న షేక్ బాషా 25 సంవత్సరాలు అక్కడకక్కడే మృతి చెందాడు. కారు డ్రైవర్ షేక్ మహమ్మద్ తీవ్రంగా గాయపడి ఎన్ఆర్ఐ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. కారులో ఉన్న మరో ఇద్దరు యువకులు కార్పెంటర్లు మహేష్, షేక్ జానీ భాషకు తీవ్రంగా గాయాలయ్యాయి. సంఘటన స్థలము నుండి స్థానికులు 108 కి ఫోన్ చేయగా వారు వచ్చి గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారుజ పట్టణ పోలీసులకు స్థానికులు సమాచారం తెలియజేసినప్పటికీ సంఘటనా స్థలానికి చేరుకోలేదు. కారు డ్రైవింగ్ చేసే సమ యంలో రోడ్డు మీద ఎవరూ లేకపోవడంతో ఆ ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చున్నారు.

శ్రీరామ తీర్ధాశ్రమంలో చోరీ

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ

పట్టణంలోని శ్రీరామ తీర్ధాశ్రమంలో చోరీ జరిగిన ఘటన శనివారం చోటు చేసుకుంది. ఆలయ నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం తెల్లవారుజామున గుర్తుతెలియన వ్యక్తులు ఆలయ తాళాలు పగలకొట్టి హుండీని పగలకొట్టి హుండీలో ఉన్న నగదును దోచుకున్నారని తెలిపారు. గడిచిన 6నెలలుగా హుండీ లెక్కింపు జరగలేదని ఎంత నగదు చోరీ జరిగిందో తెలియడంలేదని తెలిపారు. జరిగిన ఘటనపై ఎటువంటి ఫిర్యాదు తమకు అందలేదని పట్టణ సిఐ వెంకట్రావ్ తెలిపారు.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి వారి కోర్టులో

డి.ఓ.పి.నం.71/2021

చేజర్ల మురళి ...పిటీషనర్
వర్సెస్
చేజర్ల స్వాతి ... రెస్పాండెంట్

టు :
చేజర్ల స్వాతి,
భర్త చేజర్ల మురళి,
నివాసం - తెలగాయపాలెం గ్రామం,
కాకుమాను మండలం,
గుంటూరు జిల్లా.

పై తెలిపిన డి.ఓ.పి. నం.71/2021 కేసులో కోర్టువారు మీ యొక్క నోటీసు నిమిత్తమై ఎన్నిసార్లు సమన్లు పంపించిననూ మీకు జారీ కానందున పై కోర్టువారు మీకు పేపరు ప్రకటన ద్వారా జారీ చేయించమని ఉత్తర్వులు ఇచ్చినందున మీకు నోటీస్ నిమిత్తము తేది:07-01-2025కి వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10:30 ని॥లకు హాజరై మీ సంజాయిషీ తెలుపుకొనవలసినది. లేని యెడల పై తెలిపిన డి.ఓ.పి. కేసులో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

// కోర్టువారి అనుమతితో //

తేది : 04-12-2023, ఇట్లు
ఒంగోలు. **పోకల వెంకటేశ్వర్లు**
పిటీషనర్ తరఫు న్యాయవాది
ఒంగోలు.

అమరవీరు చిత్రపటాల వద్ద నివాళి.. మహాసభకు హాజరైన ప్రతినిధులు

బిజెపికి టిడిపి, జనసేన, వైసిపి గులాంగిరి

- మోడీ పక్షమో, ప్రజల పక్షమో ఆ పార్టీలు తేల్చుకోవాలి
- అదానీ వల్ల రాష్ట్రానికి రూ.లక్ష కోట్ల నష్టం
- సిపిఎం పల్నాడు జిల్లా మహాసభ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన ఈ పదిన్నరేళ్లలో ఆంధ్రప్రదేశ్‌కు చేసిందేమీ లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో నిర్వహిస్తున్న ఆ పార్టీ జిల్లా మహాసభ సందర్భంగా వచ్చిన ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దేశ సంపదను, సహజ వనరులను అంబానీ, అదానీలకు కట్టబెట్టడం తప్ప ప్రజలకు బిజెపి ప్రభుత్వం చేసిన మేలేమీ లేదన్నారు. బిజెపికి రాష్ట్రంలోని టిడిపి, జనసేన, వైసిపి గులాం గిరి చేస్తున్నాయని, లొంగుబాటు వైఖరి విధానాలతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని తెలిపారు. రాష్ట్రాన్ని రక్షించుకోవాలంటే కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అంబానీ అదానీ వంటి కార్పొరేటర్ శక్తులకు ఆంధ్రప్రదేశ్లో ఉన్న పోర్టులు, విమానాశ్రయాలు, విద్యుత్, ప్రభుత్వ రంగ సంస్థలను భూములను కట్టబెట్టె విధానాలకు స్వస్తి చెప్పాలన్నారు. సూపర్-6 పేరిట కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. వైసిపి బాటలోనే కూటమి ప్రభుత్వం నడుస్తోందని ఎద్దేవా చేశారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కార్పొరేట్ల దోపిడికి అడ్డుకట్ట వేయాలని, శ్రమజీవులకు శ్రమ ఫలితం దక్కాలని చెప్పారు. అదానీతో చేసుకున్న సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు రాబోయే కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, కె.హరికిషోర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మోడీ పక్షమా, ప్రజా పక్షమా తేల్చుకోవాలన్నారు. దేశ సహజ వనరులను, ప్రజల పన్నులతో ఏర్పాటైన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించే కుట్రలు జరుగుతున్నాయని, వీటిని తిప్పికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మోడీ అండదండలు ఉండటంతో రాష్ట్రానికి నష్టం జరిగినా, ప్రజలపై భారం మోపారని, అదాని వల్ల రాష్ట్రానికి రూ.లక్ష కోట్ల నష్టం జరిగినా కూటమి ప్రభుత్వం నోరు మెదపడం లేదని మండిపడ్డారు. బిజెపి పాలనలో రాజ్యాంగానికి పెనుముప్పు ఏర్పడిందన్నారు. కేంద్రానికి రాష్ట్రంలోని టిడిపి, జనసేన, వైసిపి లొంగిపోయిన నేపథ్యంలో ప్రజల పక్షాన సిపిఎం పోరాడుతుందని ఉద్ఘాటించారు. సమావేశంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ప్రజానాట్య మండలి కళాకారుల విప్లవ గేయాలాపన

మహాసభ ప్రాంగణంలో ఎర్ర జెండాను ఆవిష్కరిస్తున్న సీనియర్ నాయకులు ఎవికె దుర్గారావు

మందులను పరిశీలిస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్ డి సునీత

ఆర్‌ఎంపి వైద్య చికిత్స కేంద్రంలో డ్రగ్ అధికారుల తనిఖీలు

రూ.1.50 లక్షల మందులు సీజ్

ప్రజాశక్తి-ఈపూరు

మండల కేంద్రమైన ఈపూరులో ఆర్‌ఎంపి వైద్య చికిత్స కేంద్రంలో నరసరావుపేట డ్రగ్ ఇన్‌స్పెక్టర్ డి.సునీత, గుంటూరు జోన్ విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ జి.విజయభాస్కరరావు శనివారం తనిఖీ చేశారు. చికిత్స కేంద్రంలో మందుల నిల్వలను గుర్తించి పరిశీలించారు. అనంతరం డ్రగ్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ జి.సతీష్ నాలుగేళ్లుగా ఆర్‌ఎంపి వైద్యునిగా ప్రభుత్వం నుండి అనుమతులు పొందకుండా ఈపూరులో వైద్య చికిత్సలు చేస్తున్నానన్నారు. మందుల కొనుగోళ్లకు సంబంధించి బిల్లులు లేవన్నారు. అనుమతులు లేకుండా 60 రకాల మందులను నిల్వ ఉంచారని తెలిపారు. వాటి విలువ సుమారు రూ.1.50 లక్షలు ఉంటుందన్నారు. ఈ మందులను స్వాధీనం చేసుకుని, రెవెన్యు, ఆరోగ్య శాఖలకు సంబంధించిన వారి సమక్షంలో సీజ్ చేశామన్నారు. డ్రగ్ - కాస్మోటిక్ చట్టం ప్రకారం సతీష్ పై చర్యలు ఉంటాయన్నారు.

వేడుకలకు హాజరైన అతిథులు, అధ్యాపకులు, విద్యార్థులు

ఎఎం రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో కోలాహలంగా డిప్లొమా ఫ్రెషర్స్ డే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం పెట్లూరివారిపాలెంలోని ఎఎం రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం డిప్లొమా ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. డిప్లొమా ద్వితీయ ఏడాది చదువుతున్న విద్యార్థులు డిప్లొమా మొదటి ఏడాది విద్యార్థులకు స్వాగతం పలికారు.వేడుకకు గౌరవ అతిథిగా ట్రాన్సెండెంట్ ఐటీ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు, సీఈఓ షిల్లా పాండే హాజరై మాట్లాడారు. కళాశాల జీవితం ప్రతి ఒక్కరి వ్యక్తిత్వ వికాసానికి ఆధారంగా నిలుస్తుందని, విద్యార్థులు తమ సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవడంతో పాటు సామాజిక బాధ్యతలు కలిగిన వారిగా ఎదగాలని సూచించారు. కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో పరిసరాల పట్ల భయాన్ని తొలగించేందుకు ఫ్రెషర్ డే వేడుకలు దోహదం చేయడంతో పాటు భవిష్యత్తు లక్ష్యాలను సీనియర్ విద్యార్థుల ద్వారా తెలుసుకునే అవకాశం ఉందన్నారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందన్నారు. విద్యార్థులు మంచి నడవడిక, క్రమశిక్షణతో ప్రతిభావంతులైన ఇంజినీర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. వ్యక్తిగతంగా అభివృద్ధి చెందడంతోపాటు దేశాభ్యున్నతిలోనూ ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ మల్లికార్జున, డిప్లొమా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.కృష్ణారెడ్డి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.భార్గవ భూషణ్‌రావు, హెచఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కలెక్టర్ ప్రశ్నలు

ఉన్నవ జెడ్‌పి పాఠశాలలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి - యడ్లపాడు

విద్యార్థుల అభ్యున్నతి కోసమే మెగా పేరెంట్స్ మీటింగ్ అని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా శనివారం యడ్లపాడు మండలం ఉన్నవ జెడ్‌పి పాఠశాలలో మీటింగ్‌కు కలెక్టర్, ఎస్పీ హాజరయ్యారు. పాఠశాలలో వైద్యశిబిరాన్ని, ముగ్గుల పోటీలను పరిశీలించారు. పిల్లల విద్యావిషయాలపై తల్లిదండ్రులతో మాట్లాడారు. పిల్ల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. దాతల సహకారంతో నిర్మించనున్న వేదికకు శంకుస్థాపన చేశారు. డిఇఎ ఎల్.చంద్రకళ, జిల్లా వైద్యాధికారి బి.రవి, హెచ్‌ఎం మాధురిరాణి, తహశీల్దార్ విజయశ్రీ, ఎంపిడిఒ బి.హేమలతదేవి, సర్పంచ్ డి.సరళ, ఎంపిటిసి జి.రమాదేవి, ఉపసర్పంచ్ చాగంటి శ్రీధర్ పాల్గొన్నారు. అనంతరం బోయపాలెంలోని స్పిన్నింగ్ మిల్లును కలెక్టర్ సందర్శించారు.

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో సమావేశానికి ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హాజరై మాట్లాడారు. తల్లికి వందనం పథకం కోసం రూ.6,487 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. విద్యారంగానికి రూ.38,722 కోట్లు కేటాయించామన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనలో విద్యావ్యవస్థ పునాదుల్ని ఇలా బలోపేతం చేయడం ఎంతో కీలకమన్నారు. ఇదే సమయంలో చదువులో ఫెయిలైనా జీవితంలో విజయం సాధించిన వారు ఉంటారని, తాను కూడా డిగ్రీలో ఫెయిలయ్యానని, కానీ ఈరోజు తమ కంపెనీలో 20 రాష్ట్రాల్లో 5 వేలమందిపైగా ఉద్యోగాలు చేస్తున్నారని చెప్పారు. చదవటం లేదని పిల్లలను ఎప్పుడూ తిట్టవద్దని, దురాలవాట్లకు మాత్రం దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. సమాజంతో పాటు 10 మందికి ఉపయోగపడే విధంగా ఎదిగితే చాలన్నారు. ప్రతి విద్యార్థి కలాం చెప్పినట్లు గొప్ప గొప్ప ఆశయాలు పెట్టుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.

వినుకొండలో తల్లిదండ్రులు, విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి-ఈపూరు

ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు పిల్లల పట్ల బాధ్యత కలిగి ఉండాలని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని ఇనిమెళ్ల జెడ్‌పి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చదువుతోపాటు ఆటల కోసం ప్రత్యేక సమయం కేటాయించాలని హెచ్‌ఎం సిహెచ్‌వి ప్రసాద్‌కు సూచించారు. అవసరమైన క్రీడా సామాగ్రిని తామే పంపిస్తామని చెప్పారు. ఈపూరు, కొచ్చర్ల జెడ్పీ పాఠశాలలలో తల్లిదండ్రుల సమావేశానంతరం వివిధ పోటీలు నిర్వహించారు. ఎంపీడీవో కె.ప్రభాకరరావు, తహశీల్దార్ ఎ.నళిని కార్యక్రమాలను పర్యవేక్షించారు. సర్పంచ్ టి.మార్తమ్మ, మండల ప్రత్యేక అధికారి సిహెచ్ వెంకటరమణారెడ్డి, ఎంఈఓ-2 రామ తులసి, సిడిపిఓ డి.అరుణ, ఈపూరు హెచ్‌ఎం ఎన్.రామకృష్ణారెడ్డి, టిడిపి నాయకులు ఆర్.జగ్గారావు, టి.బాలయ్య పాల్గొన్నారు.

వీరజవానుల కుటుంబాలకు సాయం అందించాలి

సాయుధ దళాల పతాక దినోత్సవంలో జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా మనం అందించే సహాయం దేశ రక్షణలో అశువులు బాసిన వీర జవానుల కుటుంబ సంక్షేమం, పునరావాసానికి ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా విరాళాల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ మొదటి విరాళాన్ని హుండీ బాక్స్‌లో వేసి ప్రారంభించారు.డిఆర్‌ఒ ఖాజావలి, ఆర్డిఓ కె.శ్రీనివాసరావు ఈ సందర్భంగా విరాళాలు అందించారు. అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ జేసీ భార్గవ్‌తేజతో కలిసి పాల్గొని మాట్లాడుతూ సైనికులు తమ విధి నిర్వహణ కోసం ఎన్నో త్యాగాలు చేస్తారన్నారు. సరిహద్దులను రక్షించడం ద్వారా దేశ గౌరవం, భద్రతను కాపాడిన సైనికులకు, మాత భూమి సేవలో తమ ప్రాణాలను అర్పించిన వీర జవానులకు దేశం ఎప్పటికీ ఋణపడి ఉంటుందన్నారు. యుద్ధంలో వికలాంగులైన సైనికులు, దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన అమర వీరుల కుటుంబాలకు, మాజీ సైనికులు, మాజీ

విరాళం అందచేస్తున్న కలెక్టర్

సైనికుల కుటుంబాల సంక్షేమం కోసం విరివిగా విరాళాలు అందించి తమ వంతు సహాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పోస్టర్లను కలెక్టర్, జేసీ ఆవిష్కరించారు. అనంతరం యుద్ధలో అశువులు బాసిని హవల్దార్ సారథిరెడ్డి (శౌర్యచక్ర) భార్య బుడ్డపు వెంకటలక్ష్మి, సిపాయి సి.వాసుకిషోర్ భార్య చిట్టిమడుగుల నవీనలను కలెక్టర్ సన్మానించారు. బుడ్డపు వెంకట లక్ష్మికి ఏటుకూరులో 300 చదరపు గజాల ఇంటి స్థలం పట్టా అందజేశారు. కార్యక్రమములో జిల్లా సైనిక సంక్షేమాధికారి ఆర్.గుణషీలా, జిల్లా సైనిక సంక్షేమ శాఖ కార్యాలయ పర్యవేక్షకులు ఆనందరావు, సిబ్బంది, మాజీ సైనికుల ప్రతినిధులు నరసింహులు, రామిరెడ్డి, మాజీ సైనికులు పాల్గొన్నారు.

సిపిఎం నేత పరుచూరి నాగేశ్వరరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

సిపిఎం నేత పరుచూరి నాగేశ్వరరావు వర్ధంతి సభ తెనాలిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక చెంచుపేట ప్రజా సంఘాల కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు నాగేశ్వరరావుకి విప్లవ జోహార్లు తెలిపారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం తెనాలి డివిజన్ నాయకుల కొల్లిపర బాబుప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర కమ్యూనిస్టు ఉద్యమంలో నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారని అన్నారు. 15 ఏళ్లకే యువజన సంఘ కార్యక్రమాలలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ ప్రజాభిమానాన్ని చూరగొన్నారని అన్నారు. ఇంటర్‌లో పార్టీలో సభ్యత్వం తీసుకొని పాలేరులు, వ్యవసాయ కూలీలు సమ్మెకు నాయకత్వం వహించారన్నారు. సాయుధ తెలంగాణా పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు. కనిపిస్తే కాల్చివేత ఆదేశాలున్నప్పుడు మూడు సంవత్సరాల పాటు మారువేషాలతో రహస్య జీవితం గడిపారన్నారు. 1962, 74 లో జైలు జీవితాన్ని కూడా అనుభవించారన్నారు. దీర్ఘకాలం పాటు తెనాలి డివిజన్ కార్యదర్శిగా, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా బాధ్యతలు నిర్వహించారన్నారు. నమ్మిన సిద్ధాంతానికి చివరి క్షణం వరకు కార్మిక, కర్షక పోరాటాలలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. ఆశయసాధనకు అంకితమై, కలసికట్టుగా పోరాటాలు చేయడమే ఆయనకిచ్చే ఘననివాళి అన్నారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములక శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ నాగేశ్వర రావు సాహిత్యాన్ని బాగా అధ్యయనం చేసేవారని, సమాజం పట్ల లోతుగా పరిశీలన

నివాళులర్పిస్తున్న నాయకులు

చేసేవారని అన్నారు. జంపని షుగర్ ఫ్యాక్టరీ కూలి రేట్లు పెంపుదల నేపథ్యంలో భూస్వామి గురుమూర్తి పై దాడి చేసినప్పుడు వారిపై కేసు కట్టించి వ్యవసాయ కూలీలకు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. కెవిపిఎస్ సంఘాన్ని ఏర్పరిచి శ్రమ, దోపిడీ అంశాలను కూలంకుషంగా వివరించేవారని చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు షేక్ హుస్సేన్ వలి, డాల్మిల్ ముఠా కార్మిక సంఘం నాయకులు జి వెంకటసుబ్బయ్య, కె శ్రీనివాసరావు, పోస్టల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు పి జోనేష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మంగళగిరి వెంకటేశ్వర్లు, ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు కె దుర్గాప్రసాద్, మహిళా సంఘం నాయకురాలు ఎన్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

నాలుగో రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి

తమకు రావలసిన న్యాయమైన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న రిలే దీక్షలు శనివారం నాలుగవ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను కాంగ్రెస్ మహిళా విభాగం నాయకురాలు ఎస్.కె మున్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ కన్వీనర్ ఎస్ కే సలీం, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు దర్శనపు సామెల్ మాట్లాడుతూ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల పోరాటాని కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించారు. సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, ఏఐఎఫ్టీ యు నాయకులు కే ఆదినారాయణ మాట్లాడుతూ ఎంటిఎంసీ కమిషనర్ ముట్టడి కార్యాలయంలో కార్మికులు తమ పోరాటపటిను చాటినందుకు అభినందనలు తెలిపారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. దీక్షలో వై రమాదేవి, టి దుర్గా భవాని, ఈ శార మ్మ, రమణ, కే సీత కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో పోరాట కన్వీనర్ కూరపాటి స్టీవెన్, బి అంకయ్య, ఎం ఆశీర్వాదం, ఎం గురవయ్య, ఎం శారద, యెహెూషు వ, ఎస్ కే భాష, సుబ్బారావు, నాగేశ్వరరావు, ఆరి ఫ్, ఇజ్రాయిల్, కాంగ్రెస్ నాయకులు ఆర్ పూర్ణచంద్రరావు, బి సుభాని, బి ఎస్ కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దండా లక్ష్మీనారాయణ

రేపటి భవన నిర్మాణ కార్మికుల ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-గుంటూరు : భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ఈనెల 9వ తేదీన కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. గుంటూరు నగర భవన నిర్మాణ సంఘం(సిఐటియు) తూర్పు కమిటీ సమావేశం టి.శ్రీనివాసరావు అధ్యక్షతన శనివారం పాత గుంటూరులోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఉచిత ఇసుక అందజేస్తామని, సంక్షేమ బోర్డును కొనసాగిస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఐదు నెలలు దాటినా బోర్డును పునరుద్ధరించలేదన్నారు. సంక్షేమ బోర్డులో పెండింగ్‌లో ఉన్న క్లైయిమ్‌లు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉచిత ఇసుక అందుబాటులో ఉంచాలని అన్నారు. యూనియన్ తూర్పు కమిటీ ప్రధాన కార్యదర్శి పి.దీవెనరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటిగా ఉందన్నారు. అధికారంలోకి రాకముందు భవన నిర్మాణ కార్మికులను ఆదుకుంటామన్న జనసేన నాయకుడు ఇప్పుడు నిర్మాణ కార్మికుల గురించి మాట్లాడట్లేదన్నారు. 9వ తేదీన ధర్నాలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో కె.శ్రీనివాసరావు, పోలే విమల్‌కుమార్, నక్క మస్తాన్, రాగి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రెండ్రోజుల్లో నీటి మీటర్ల బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో నీటి మీటర్ల బకాయిదార్లు రెండు రోజుల్లో చెల్లించకుంటే ట్యాప్ కనెక్షన్ తొలగించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం కమిషనర్ చాంబర్‌లో అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు, ఇన్స్పెక్టర్లతో ఆస్తి, ఖాళీ స్థల పన్ను, నీటి మీటర్ల చార్జీల వసూళ్ల వేగవంతం పై సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలో తాగునీటి సరఫరాకు జిఎంసి అధిక మొత్తంలో ఖర్చు చేస్తుందని, కానీ నీటి పన్ను, నీటి మీటర్ల పన్ను వసూళ్లలో చాలా వెనుకబాటు ఉందన్నారు. 2 రోజుల్లో నీటి మీటర్ల చార్జీలు చెల్లించని వారి ట్యాప్ కనెక్షన్ లు తొలగించాలన్నారు. రెవెన్యూ వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ సిహెచ్.ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాస రావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య పాల్గొన్నారు.

ఖాళీ స్థల యజమానులకు నోటీసులు..

నివాసాల మధ్యలో ప్రజలకు దోమలు, డ్రైనేజి సమస్యలకు కారణం అయ్యే ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇవ్వాలని, స్పందించకుంటే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్య అధికారులు, శానిటేషన్ కార్యదర్శులకు స్పష్టం చేశారు. శనివారం కమిషనర్ విష్ణునగర్, సీతయ్యడొంక, కాకానిరోడ్, పండరీపురం తదితర ప్రాంతాల్లో పర్యటించి, అభివద్ధి, పారిశుధ్య పనులను, ఆక్యుపెన్సీ దరఖాస్తులను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

తెనాలిలో ఎస్‌పి పర్యటన

ప్రజాశక్తి-తెనాలిరూరల్

గుంటూరు జిల్లా ఎస్పి ఎస్ సతీష్ కుమార్ శనివారం తెనాలి పట్టణంలో పర్యటించారు. ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్లో పాల్గొనేందుకు పట్టణానికి వచ్చిన ఎస్పి సతీష్ కుమార్ సమస్యాత్మక ట్రాఫిక్ ప్రదేశాలను పరిశీలించారు. గాంధీ చౌక్, శివాజీ చౌక్ ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలను డిఎస్పి జనార్ధనరావు ను అడిగి తెలుసుకున్నారు. కొత్తపేట, టు టౌన్ స్టేషన్ల వద్ద శిథిలావస్థలో ఉన్న పోలీస్ క్వార్టర్లను నిశితంగా పరిశీలించారు. వీటిపై సమగ్రమైన నివేదికను పోలీస్ శాఖకు పంపిస్తామన్నారు. ఎస్పి మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా అదనపు సిబ్బందిని ఏర్పాటు చేస్తామన్నారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు పోలీసు వ్యవస్థకు ఎంతగానో దోహదపడుతున్నాయని అన్నారు. గతంలోకంటే 30 శాతం క్రైమ్ తగ్గిందన్నారు. కార్యక్రమంలో సిఐ లు బెల్లం శ్రీనివాసులు, వి మల్లికార్జునరావు, కె రాముల నాయక్, ఎస్ రమేష్ బాబు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి -పెదనందిపాడు

వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని, నెలనెలా జీతాల కోసం డ్యూటీ సర్టిఫికెట్లు అడగకూడదని గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బి లక్ష్మణరావు జిల్లా అధ్యక్షులు వడ్డే బాజీ బాబులు డిమాండ్ చేశారు. శనివారం పెదనందిపాడు తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం లో విఆర్ఎల విస్తృత సమావేశం మండల అధ్యక్షులు ఖాదర్ వలీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బాజీ బాబు మాట్లాడుతూ వీఆర్ఏలను అనధికారిక డ్యూటీలు నిర్వహించకూడదని, నామినీలను వీఆర్ఏలుగా గుర్తించాలని, వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం భవిష్యత్తులో ఆందోళనకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వీఆర్ఏలు ఎదుర్కొంటున్న సమస్యలపై తహశీల్దార్ పి శంకర్ బాబుకు వీఆర్ఏలు వినతిపత్రం ఇచ్చారు. వారు సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కార దిశగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు రాజు, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

గుడ్‌షెపర్డ్‌లో బాలల హక్కులపై అవగాహన

ప్రజాశక్తి-మంగళగిరి

బాలల హక్కులపై మంగళగిరి పట్టణంలోని 28వ వార్డులోని దళితవాడలో మంగళగిరి గుడ్ షెఫర్డ్ సిస్టర్స్ స్వచ్ఛంద సేవా సంస్థ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బాలల హక్కులపై శనివారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంచార్జ్ సిస్టర్ లతా మాట్లాడుతూ బాలలకు ప్రధానంగా నాలుగు హక్కులు ఉన్నాయని తెలిపారు. ప్రాజెక్టు ప్రతినిధి జై ఇశ్రాయేలు బాలల హక్కులకు భంగం కలిగిన ఎడల వెంటనే చైల్డ్ లైన్ 1098 కి లేదా 100 కి ఫోన్ చేసి పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ ప్రతినిధులు ఎం నాగమణి, ఏ పోతురాజు విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు

అగ్రికల్చర్ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్, వ్యవసాయ కమిషనరేట్ యూనిట్ ఎన్నికలు శనివారం గుంటూరు కృషి భవన్‌లో నిర్వహించారు. ఈఎన్నికలలో అసోసియేషన్ అధ్యక్షులుగా శాంతి స్వరూప్, కార్యదర్శిగా మణికుమారి, కోశాధికారిగా షాబుద్దీన్, సహాధ్యక్షులుగా అన్నం శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా ప్రసాద్‌బాబు, లోకేష్, అశ్వర్ధ్ నారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సునీల్ యాదవ్, జాయింట్ సెక్రటరీలుగా సత్యనారాయణ, శ్రీహరిరావు, డూండీశ్వరరావు, ఇ.సి మెంబర్‌గా ఎలీషా, రాష్ట్ర కౌన్సిలర్ అనీల్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ఎమ్.వెంకటేశ్వరరావు, సహాయ ఎన్నికల అధికారిగా వెన్నా రమేష్, పరిశీలకులుగా డిఎస్ఎన్ శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ అగ్రికల్చరల్ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాయికుమార్, ప్రధాన కార్యదర్శి రవికుమార్, కోశాధికారి

ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గంతో రాష్ట్ర నాయకులు

శ్యామ్‌సుందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కష్ణా, ప్రకాశం, గుంటూరు జిల్లాల కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.

పశుగణన పక్కాగా చేపట్టాలి

ప్రజాశక్తి - రెంటచింతల
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పశగణన కార్యక్రమాన్ని పక్కాగా చేపట్టాలని గురజాల పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు నాగమల్లేశ్వరరావు అన్నారు. శనివారం రెంటచింతల పశువైద్యశాలను తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి 25 గోకులం షెడ్లు మంజూరయ్యాయని చెప్పారు. నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట డాక్టర్ బషీర్ తదితరులున్నారు.

పాలువాయి జడ్పీ పాఠశాలకు రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - రెంటచింతల
పాలువాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దివంగత మద్దిరాల రామిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు శివప్రసాద్ రెడ్డి లక్ష రూపాయలు విరాళంగా ప్రకటించారని సర్పంచి మందలపు విజయలక్ష్మి లచ్చిరెడ్డి తెలిపారు. ఈ నిధులతో గ్రిల్ ఏర్పాటు చేస్తామని చెప్పారు.

'బాపూజీ ట్రస్ట్' ప్రసాద్‌కు మదర్ థెరిస్సా పురస్కారం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలో సుమారు 15 సంవత్సరాలుగా బాపూజీ వృద్ధాశ్రమం పేరిట వృద్ధులకు నిత్యాన్న దానం నిర్వహిస్తున్న బాపూజీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మురికిపూడి ప్రసాద్‌కు మదర్ థెరిస్సా అవార్డు వరించింది. ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన ఆదరణ వెల్ఫేర్ సొసైటీ పదవ వార్షికోత్సవం పురస్క రించుకొని ఈ అవార్డును ప్రకటించిందని శనివారం ఓ ప్రకటనలో ఆయన తెలిపారు. రెండు తెలు గు రాష్ట్రాల నుంచి పది మంది సేవాదృక్పథం కలిగిన వారిని ఈ అవార్డుకు సంస్థ ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.

ఉత్సాహంగా స్పోర్ట్స్ మీట్

ప్రజాశక్తి-చిలకలూరిపేట
స్థానిక నారాయణ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కె.శేషగిరిరావు ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్ ఇంట్రా జోనల్ స్పోర్ట్స్ మీట్ శనివారం ఉత్సాహభరితంగా సాగింది. కార్యక్రమంలో పట్టణ ఎస్.ఐ. చిన్న కేశవులు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

పట్టణ ఎస్ఐగా నరసింహా బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- మాచర్ల

మాచర్ల పట్టణ ఎస్ఐగా వి.నరసింహ శనివారం బాధ్యతలు స్వీకరించారు. అమరావతి నుంచి బదిలీపై ఆయన ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో నేరాల నియంత్రణకు కృషి చేస్తానని చెప్పారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూస్తానన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

రాష్ట్ర, దేశ అభివృద్ధిలో నాబార్డు కీలకపాత్ర

- చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు
- విఠంరాజుపల్లిలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - వినుకొండ
రాష్ట్ర, దేశ అభివృద్ధిలో నాబార్డు కీలక పాత్ర పోషిస్తోందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఇప్పటి వరకు రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు రుణాలు ఇచ్చిన నాబార్డు.. ఇప్పుడు రైతులకు ఉపయోగపడే కూరగాయల మార్కెట్ వంటివాటికి కూడా ఆర్థికసాయం అందించడం గొప్ప విషయమన్నారు. వినుకొండ మండలం విఠంరాజుపల్లి గ్రామంలో కొత్తగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం, గ్రామ సంత ప్రాంగణాన్ని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ఎన్టీఆర్ పార్క్ స్థలంలో నాబార్డ్, పంచాయతీ నిధులతో రైతుల కోసం సంత ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. చుట్టుపక్కల గ్రామాల రైతులు పండించిన కూరగాయలు ఇక్కడ అమ్మకం చేస్తే వారికి, ప్రజలకూ మేలు జరుగుతుందన్నారు. భవిష్యత్‌లో నాబార్డు వారు కూడా ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చేవి, చిరు వ్యాపారులకు అండగా ఉండే ప్రాజెక్టులకు రుణాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన తర్వాత కేంద్రం నుంచి అనేక పథకాలకు సబ్సిడీ రుణాలు అందిస్తున్నారన్నారు.

మాట్లాడుతున్న చీఫ్ విప్ ఆంజనేయులు

అమరావతిలో యూపీ ఉపముఖ్యమంత్రి

ప్రజాశక్తి - అమరావతి :
ప్రపంచ పర్యాటక క్షేత్రంగా, బౌద్ధ ఆరామ క్షేత్రం, సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా గుర్తింపు పొందిన అమరావతి నగరాన్ని శనివారం ఉత్తరప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య సందర్శించారు. ముందుగా అమరేశ్వరాలయానికి విచ్చేసిన యూపీ ఉప ముఖ్యమంత్రికి.. రాష్ట్ర బిజెపి నాయకులు పాతూరు నాగభూషణం, జిల్లా పార్టీ కార్యదర్శి కోలా వెంకటేశ్వరరావు, అమరావతి తహసీల్దార్ శివ నాగమల్లేశ్వరరావు, దేవాదాయ శాఖ సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించారు. ఉప ముఖ్యమంత్రి అమరేశ్వర స్వామి వారికి, బాల చాముండికా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ మర్యాదల్లో భాగంగా ఆలయ వేద పండితులు ఉప ముఖ్యమంత్రి కి ఆశీర్వచనం చేసి స్వామి వారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన బుద్ధ ప్రాజెక్టును, పురావస్తు శాఖ మ్యూజియంలను సందర్శించారు. అమరావతి విశిష్టతను యూపీ ఉప ముఖ్యమంత్రి కి జిల్లా బిజెపి కార్యదర్శి కోలా వెంకటేశ్వరరావు వివరించారు.

సబ్సిడీ రుణాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



మాట్లాడుతున్న ఎంపీ

సబ్సిడీ ఆధారిత రుణాలను మరింత ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు అన్నారు. పల్నాడు జిల్లా కలెక్టరేట్‌లో సంయుక్త కలెక్టర్ సూరజ్ గనోరే అధ్యక్షతన డీసీసీ, డీఎల్ఆర్‌సీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ వార్షిక రుణ ప్రణాళిక ప్రగతిని సమీక్షించారు. తొమ్మిది కేంద్ర ప్రభుత్వ బ్యాంకుల రుణాలను స్వానిధి స్కీమ్స్ వివరాలను మరింత విస్తృతంగా అందజేయాలని ఆదేశించారు. బ్యాంకర్లు తమ కార్యకలాపాల ద్వారా జిల్లా అభివృద్ధికి సహకరించాలని జేసీ కోరారు. ఎక్కువమంది లబ్ధిదారులకు రుణాలు అందించాలని సూచించారు. సమీక్షలో ఎల్‌డీఎం. కె.ఎస్.రామ్ ప్రసాద్, ఎస్.ఎల్.బి.సి కన్వీనర్ టి.మాధురి, డిఆర్‌డిఎ మురళి, ఆర్.బి.ఐ ప్రతినిధి సునీల్, నాబార్డ్ ఏజీఎం శరత్ బాబు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి- మాచర్ల రూరల్ :
భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యాన జనవరి 8 వరకూ గ్రామాల్లో నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు కోరారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దీర్ఘకాలికంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న భూ సమస్యలకు ఈ వేదికల ద్వారా చక్కటి పరిష్కారం లభిస్తుందన్నారు. గత ఐదేళ్ల పాలనలో అవినీతి రాజ్యమేలిందని, దాడులు దౌర్జన్యాలతోపాటు భూకబ్జాలు జరిగాయన్నారు. కోట్లది రూపాయల విలువైన ప్రభుత్వ భూములను వైసిపి నాయకులు, కార్యకర్తలకు దోచి పెట్టేందుకు నాడు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తోపాటు ఎన్నో జీవోలను జారీ చేశారన్నారు. ప్రభుత్వ భూములను కూడా సాగు చేస్తున్నట్లు కాగితాలపై చూపించి ఎంతోమంది వైసీపీ నాయకులకు భూమిని కట్టబెట్టారన్నారు. భూ వివాదాలపై రెవెన్యూ సదస్సులలో అధికారులకు అర్జీలు దాఖలు చేసుకున్న 45 రోజులలో సరిహద్దు, భూ విస్తీర్ణంలో తేడాలు, కబ్జాలతో కోల్పోయిన భూములు, డాటెడ్, రెడ్ మార్క్, వారసత్వ పేర్ల నమోదు, సర్వే నెంబర్ల తేడా వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనికోరారు. సమావేశంలో గాజుల చిన్న వీరాంజనేయులు, బొట్టు కోటేశ్వరరావు, కొమ్ము సంతోష్, దుర్భాగుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మల్లికార్జునరావు

ఎటు చూసినా వాహన పార్కింగులే..

ప్రజాశక్తి- సత్తెనపల్లి టౌన్ : పట్టణం అంతా వాహనాల పార్కింగ్ ప్రదేశాల్లా మారిపోయింది. ప్రతి వీధి కూడా వాహనాల పార్కింగులతో అస్తవ్యస్తంగా మారాయి. దీంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసలే ఇరుకు రహదారులు.. ఆపై రోడ్ల మీదే కొన్ని దుకాణాలు ఏర్పాటు చేస్తుండటంతో మరింత అవస్థలు తప్పడం లేదు. పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ రోడ్డు, లక్ష్మి టాకీస్ వెనుకవైపు రోడ్డు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పక్క మార్గం, ఎస్‌బిఐ రోడ్డు.. ఇలా ప్రతి మార్గంలోనూ మెకానిక్ షాపులు వెలుస్తున్నాయి. వీరంతా రహదారులపైనే వాహనాలు ఉంచి, మరమ్మతులు చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. పలు మార్లు పట్టణ పోలీసుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లినప్పటికీ ఫలితం ఉండటం లేదని వాపోతున్నారు. కొన్నిచోట్ల తమ ఇళ్ల ముందే ఎవరెవరో కార్లను పార్కు చేసి వెళ్లిపోతున్నారని చెబుతున్నారు. ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా మారిన ఈ సమస్యను అటు మున్సిపల్ అధికారులు గానీ.. ఇటు పోలీసులు గానీ పట్టించుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్‌తో ఇక్కట్లు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలో ఇటీవల విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. లక్షలాది రూపాయల విలువైన ఆస్తులు, ఇతర వస్తువులు ఆహుతవుతున్నాయి. ఇటీవల ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ప్రమాదంలో విలువైన కాగితాలు కాలిబూడిదయ్యాయి. స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనూ విద్యుత్ తీగల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉంది. 1927వ సంవత్సరంలో ఈ కార్యాలయానికి ఇక్కడ సొంత భవనం ఏర్పడింది. పాత భవంతి కావడం.. విద్యుత్ వైర్లు సక్రమంగా లేకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఉద్యోగులు, కార్యాలయానికి పని నిమిత్తం వచ్చే ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లోనూ విద్యుత్తు వ్యవస్థ ఇలానే ఉంది. తరచూ షార్ట్ సర్క్యూట్ అవుతోందని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.

డ్రగ్స్ వద్దు బ్రో..

– మాదక ద్రవ్యాలతో జీవితాలు నాశనం : డీఎస్పీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
మాదక ద్రవ్యాలు జీవితాన్ని అంధకారంలోకి నెడతాయని మహిళా పోలీస్‌స్టేషన్ డీఎస్పీ ఎం.వెంకటరమణి అన్నారు. నరసరావుపేట పట్టణ సమీపంలోని చిలకలూరిపేట రోడ్డులో ఉన్న కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే అంశంపై విద్యార్థులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలైతే సమాజంలో వారికి.. వారి కుటుంబానికి ఉన్న గౌరవం కోల్పోతారని తెలిపారు. మత్తు పదార్థాలు స్వీకరించినవారు కోపంగా, దురుసుగా ప్రవర్తిస్తారని, వాటి ప్రభావంలో ప్రమాదాలకు గురి కావడం లాంటివి కూడా జరుగుతూ ఉంటాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అవగాహన లోపంతో ఒక్కసారి మాదక ద్రవ్యాల రుచి చూస్తే, అవి వారి జీవితాన్ని, భవిష్యత్తును అంధకారంలోకి పడేస్తాయని చెప్పారు. మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుభాషిణి, రూరల్ ఎస్సై లేఖ ప్రియాంక మాట్లాడారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

అందరికీ విద్య.. ప్రభుత్వ బాధ్యత

- పండగ వాతావరణంలో తల్లిదండ్రులు- ఉపాధ్యాయుల సమావేశం
- పాఠశాలల్లో ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు

మంగళగిరి : పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో మాట్లాడుతున్న చల్లపల్లి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- మంగళగిరి

సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం విద్యను అందించే బాధ్యతను చేపట్టిందని ఏపీ ఎంఎస్ఐడీసీ చైర్మన్ చల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శనివారం మంగళగిరి పట్టణంలోని సీకే హైస్కూల్‌లో జరిగిన పేరెంట్స్-టీచర్స్ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. మంగళగిరి మున్సిపల్ హైస్కూల్, రత్నాల చెరువు హైస్కూల్లో పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పి.అనురాధ, ఆంధ్రప్రదేశ్ పద్మశాలీ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, సీకే జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రత్నబాబు, రత్నాల చెరువు హైస్కూల్ హెచ్ఎం యు.ఏడుకొండలు, వీవర్స్ కాలనీ హై స్కూల్ హెచ్ఎం ఎస్.శ్రీనివాసరావు, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తరగని ఆస్తి విద్య ఒక్కటే..

ప్రత్తిపాడు: విద్య ఒక్కటే తరగని ఆస్తి అని.. మంచి విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ప్రత్తిపాడు శాసనసభ్యులు బి.రామాంజనేయులు అన్నారు. ప్రత్తిపాడు నియోజక వర్గం కేంద్రంలోని బీవీఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లి దండ్రుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో సౌకర్యాలు, మధ్యాహ్న భోజనంపై ఆరా తీశారు. భోజనం బాగోడం లేదని పిల్లలు తెలపడంతో.. తనవంతుగా భోజనం కోసం ప్రతి నెలా రూ.25 వేలు చొప్పున అందిస్తానని హామీ ఇచ్చారు. తల్లిదండ్రుల కమిటీ సమావేశాలు నిర్వహించకపోవడంపై ఉపాధ్యాయులను ప్రశ్నించారు.

ప్రత్తిపాడు : సభను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

విద్యార్థి దశ బాగుంటేనే భవిష్యత్తు బాగుంటుంది

దుగ్గిరాల: నిమ్మగడ్డ ఫౌండేషన్ బాలుర ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. పిల్లలను సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచాలని పలువురు వక్తలు సూచించారు. ఇటీవల ఉపాధ్యాయులపై విద్యార్థులు చేస్తున్న దాడుల పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ.. విద్యార్థులకు కౌన్సెలింగ్ వంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు.

దుగ్గిరాల : పేరెంట్స్ మీట్‌లో మాట్లాడుతున్న వక్తలు

పిల్లల భవిష్యత్తు కోసమే..

చేబ్రోలు : నారాకోడూరు, వేజెండ్ల, శేకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, చేబ్రోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించారు. విద్యార్థుల ప్రగతి నివేదికలను తల్లిదండ్రులకు వివరించి.. వారి అభివద్ధికి కావలసిన చర్చా కార్యక్రమాలు చేపట్టినట్లు విద్యాశాఖ అధికారి ఆర్.సుబ్బారావు తెలిపారు. నారాకోడూరులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రత్యేక అధికారి ఎం.వందనం మాట్లాడుతూ ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి ఆలోచనల్లో నుంచి పుట్టిందే తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశమన్నారు.

చేబ్రోలు : వివిధ పతకాలు సాధించిన విద్యార్థులతో...

ఘనంగా పేరెంట్స్ మీట్

తాడేపల్లి రూరల్ : ప్రధానోపాధ్యాయులు దాసరి సురేఖ అధ్యక్షతన ఎంటీఎంసీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్ మీట్ నిర్వహించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎ.మధుసూదనరావు, టీడీపీ గ్రామ అధ్యక్షులు ఆరవపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. బీసీ సెల్ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి దావులూరి శ్రీనివాసరావు తన వంతుగా 25 కేజీల బియ్యాన్ని విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి అందజేశారు. కుంచనపల్లిలోని ఎంపీయూపీ పాఠశాలలో జరిగిన పేరెంట్స్ మీట్‌లో తాడేపల్లి మండల టిడిపి అధ్యక్షులు అమరా సుబ్బారావు, కుంచనపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, కుంచనపల్లి గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు మేకల రాజా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి

పెదనందిపాడు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను సద్వినియోగం చేసుకుని, విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు సూచించారు. శనివారం పెదనందిపాడులోని జిల్లా పరిషత్ హైస్కూల్లో మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థుల బాధ్యత కేవలం ఉపాధ్యాయులదే అనుకోకుండా.. తల్లిదండ్రులు కూడా పట్టించుకోవాలని కోరారు. నియోజకవర్గంలో మధ్యాహ్న భోజనం మరింత నాణ్యంగా అందించేటట్లు చూస్తామని హామీ ఇచ్చారు. దీనికి తన వంతుగా నెలకు రూ.25,000 సహాయం అందిస్తానని, దాతలు కూడా ముందుకు రావాలని కోరారు. పాఠశాలలో 400 మంది విద్యార్థులు ఉండగా కేవలం 100 మంది పేరెంట్స్ రావడంపై అసంతృప్తి వ్యకతం చేశారు. తొలుత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంఈఓ ముద్దన శ్రీనివాసరావు, ఎంపీడీవో లక్ష్మీదేవి, తహసీల్దార్ పి.శంకర్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ దుర్గ, విద్యా కమిటీ చైర్మన్ ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

పెదనందిపాడు: పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

కొల్లిపర మండల పాఠశాలలో...

కొల్లిపర : తల్లిదండ్రులు పిల్లల నడవడికను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని కొల్లిపర స్టేషన్ ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపారు. కొల్లిపర మండల పాఠశాల, తూములూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్, మత్తు పదార్థాలకు బానిస కావొద్దని హితవు పలికారు.

ఉండవల్లి ప్రభుత్వ పాఠశాలలో..

తాడేపల్లి : నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని తాడేపల్లి తహసీల్దారు డి.సీతారామయ్య చెప్పారు. ఉండవల్లి ప్రభుత్వ పాఠశాలలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఉప విద్యాశాఖ అధికారి శాంతకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరాంజనేయులు, లింగం శెట్టి అసోసియేట్స్ అధినేత లింగం శెట్టి కిషోర్, దాసరి కష్ణ తదితరులు పాల్గొన్నారు. తాడేపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి తాతిరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు పాల్గొన్నారు. పెనుమాక జిల్లా పరిషత్ హై స్కూల్లో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుతోపాటు టిడిపి నాయకులు తొలి శేషు, పి.వీరేంద్రనాథ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ బ్యాంకులతోనే ఖాతాదారులకు భద్రత

ప్రజాశక్తి- ప్రత్తిపాడు

ప్రతి వ్యక్తి ప్రైవేట్ వడ్డీల జోలికి వెళ్లకుండా ప్రభుత్వ బ్యాంకు సేవలను మాత్రమే పొందాలన్నది భారతీయ రిజర్వు బ్యాంకు ముఖ్య ఉద్దేశమని వట్టిచెరుకూరు మండల అభివద్ధి అధికారి ఎం.రమేష్ బాబు అన్నారు. శనివారం వట్టిచెరుకూరు మండల కార్యాలయంలో భారతీయ రిజర్వు బ్యాంక్ సౌజన్యంతో ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో ఖాతాదారుల చైతన్య, అవగాహన సదస్సుపై ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అవగాహన పెంచుకుని, అప్రమత్తంగా ఉండాలన్నారు. ల్యాంప్ సంస్థ రిసోర్స్ పర్సన్ వేంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఖాతాదారుడు ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉండాలని, ప్రభుత్వ బ్యాంకులో మాత్రమే ఖాతాదారుల డబ్బుకు భద్రత ఉంటుందని చెప్పారు. చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు వట్టిచెరుకూరు శాఖ మేనేజర్ జి.రాధాకష్ణ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు ఎన్నికలు నిర్వహించాలి

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్రంలో వక్ఫ్ బోర్డుకు ఎన్నికలు నిర్వహించాలని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ డిమాండ్ చేశారు. శనివారం మంగళగిరి ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 20,045 మంది ముత్తవల్లీలు, కార్యదర్శులు, మెంబర్లుగా ఉన్నారని చెప్పారు. అయినప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం వక్ఫ్ రాష్ట్ర అధ్యక్షుని ప్రకటించుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లింల అభివద్ధిని విస్మరించారని ఆందోళన వ్యక్తం చేశారు. వక్ఫ్ బోర్డు భూములు 70 వేల ఎకరాలు ఉన్నాయని, కమిషన్ ఏర్పాటు చేసి అన్యాక్రాంతం ఆయన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నిరుపేద ముస్లింలకు మూడు సెంట్లు స్థలం చొప్పున కేటాయించాలని డిమాండ్ చేశారు. ముస్లిం కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.10 వేల కోట్లు బడ్జెట్ కేటాయించాలన్నారు. అమరావతి రాజధానిలో మసీద్ కోసం 100 ఎకరాలు స్థలాన్ని కేటాయించాలని కోరారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ శ్రీదేవి సూచించారు. స్థానిక బుర్రిపాలెం రోడ్డులో ఎన్ఆర్కే అండ్ కెఎస్ఆర్ గుప్తా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో శనివారం సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. గుంటూరు కిమ్స్ శిఖర హాస్పిటల్స్ వైద్య బందం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. శీతాకాలంలో తరచుగా ఎదురయ్యే దగ్గు, జలుబు, పెద్దవారిలో ఆస్తమా వంటి సమస్యలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ వివిధ అంశాలపై వివరించారు. కార్యక్రమంలో కిమ్స్ శిఖర హాస్పిటల్స్ యూనిట్ హెడ్ డాక్టర్ ముక్తార్ అహ్మద్, పిజి కళాశాల ప్రిన్సిపల్ కె.చంద్రకళ, పొట్టి శ్రీరాములు ఎడ్యుకేషనల్ సొసైటి మేనేజర్ శ్రీనివాసరావు, డాక్టర్ షారోన్ లిల్లీ, ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపల్ దుర్గారావు, ఇన్చార్జి ప్రిన్సిపల్ వల్లి పద్మ, కిమ్స్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ నూరుల్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలపై ఎస్‌పి సతీష్ కుమార్ సందేశం

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : విద్యార్థుల బంగారు భవిష్యత్తు తల్లిదండ్రుల పైనే ఆధారపడి ఉందని గుంటూరు జిల్లా ఎస్పి ఎస్ సతీష్ కుమార్ అన్నారు. చెంచుపేట కోగంటి శివయ్య పురపాలక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. విద్యార్థులను ఉద్దేశించి ఎస్పి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు తమ తల్లిదండ్రుల పైనే ఆధారపడి ఉందని అన్నారు. విద్యార్థులు పాఠశాలకు విధిగా వస్తున్నారా లేదో తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులకు ఉందన్నారు. డ్రగ్స్, గంజాయి, మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఉన్నత విద్య నభ్యసించడం ద్వారా సమాజంలో పలుకుబడితో పాటు ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెనాలి మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న అన్నారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు స్కాలర్ షిప్, మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం డ్రగ్స్ వద్దు బ్రో నో డ్రగ్స్ ప్రతిజ్ఞ చేశారు. కౌన్సిలర్ మానసారెడ్డి ఉపాధ్యాయులు ఈ అంబరీషుడు, రమేష్, భాస్కర్, హేమలత, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ పట్టాలు అందచేస్తున్న ఆచార్య శ్రీక్రిష్టదేవరావ్, లావు రత్తయ్య తదితరులు

ప్రపంచాన్ని మార్చే ఆయుధం విద్య

నల్సార్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ శ్రీక్రిష్ణదేవరావ్

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచాన్ని మార్చే శక్తివంతమైన ఆయుధం విద్య ఒక్కటే అని, హైదరాబాద్‌లోని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీక్రిష్ణ దేవరావ్ అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆన్‌లైన్ లెర్నింగ్, ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్‌లో ఎంసీఎ, ఎంబీఎ పూర్తి చేసిన విద్యార్థులకు శనివారం 2వ స్నాతకోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా 860 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శ్రీక్రిష్ణ దేవరావ్ మాట్లాడుతూ దేశానికి నైపుణ్యం, ప్రతిభను కలిగిన విద్యార్థులను తయారు చేయటంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ కృషి అభినందనీయం అన్నారు. విద్య ఒక చిన్న జిజ్ఞాస లేదా లక్ష్యంతో మొదలై జ్ఞానం, సామర్థ్యాల వంటి పెద్ద వృక్షంగా పెరుగుతుందన్నారు. మీరు చేసే ప్రతి పనిలో ఉన్నత నైతిక ప్రమాణాలను పాటించాలని కోరారు. మీ విజయాన్ని కేవలం వ్యక్తిగత సాధనలతో కాకుండా సమాజంపై మీ ప్రభావంతో కొలవాలన్నారు. మీ విద్యను ఉపయోగించి అవసరమున్న వారికి సహాయం చేయాలని విద్యార్థులను కోరారు. విజ్ఞాన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ ప్రస్తుత రెండో స్నాతకోత్సవంలో ఎంబిఎ 670, ఎంసిఎ 190 మంది, మొత్తం 860 మందికి డిగ్రీలు ప్రదానం చేసినట్లు చెప్పారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్య ఒక ప్రత్యేకాధికారం మాత్రమే కాకుండా సమాజానికి తిరిగి ఇవ్వాల్సిన బాధ్యతను కలిగి ఉందని అన్నారు. ఎంబీఏ చదవడం ఎప్పుడూ సులభం కాదని, అటువంటిది ఆన్‌లైన్‌లో ఎంబీఏను చేయడమంటే మరింత నిబద్ధతను కోరుతుందన్నారు. పనులు, కుటుంబం, వ్యక్తిగత జీవితం మధ్య కఠినమైన విద్యా ఆవశ్యకతలను సమన్వయం చేయటం చిన్న విషయం కాదన్నారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకష్ణదేవరాయలు మాట్లాడుతూ వ్యక్తిగత జీవితంలో వివిధ రకాల బాధ్యతలు, ప్రతికూలతలను ఎదుర్కొంటూనే ఆన్‌లైన్‌లో డిగ్రీ కోర్సును పూర్తి చేయడంలో మీరు చూపిన అచంచలమైన నిర్ణయం, కట్టుబాటుకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఎల్‌ఎల్‌బి స్పాట్ అడ్మిషన్లు

వర్సిటీలో ఇంటర్ అర్హతతో ప్రవేశాలు - ఏపీలా సెట్ రాయని వారికి కూడా అవకాశం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో న్యాయ శాస్త్ర విభాగం లో ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ బిఎ ఎల్‌ఎల్ బి హానర్స్, బిబిఎ ఎల్‌ఎల్‌బి హానర్స్ కోర్సులలో ఈనెల 9న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ అడ్మిషన్ల డైరెక్టర్ డాక్టర్ పి .బ్రహ్మాజీరావు తెలిపారు. ఈ కోర్సులలో ప్రవేశాలకు ఇంటర్మీడియట్ అర్హత ప్రామాణికంగా ఉందని తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన వారు నేరుగా అడ్మిషన్ కార్యాలయానికి వచ్చి ప్రవేశాలు పొందవచ్చునని తెలిపారు. అయితే ఏపీ లా సెట్ రాసిన వారు, ర్యాంకు సాధించిన వారితోపాటు లా సెట్ రాయని వారికి కూడా ఈ ప్రవేశాలకు అర్హత కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎల్ ఎల్ బి కోర్స్ చేయాలనుకునే ఆసక్తి ఉన్న విద్యార్థులకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

అద్దంకి శ్రీధర్‌బాబుతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ముగిసిన పాలిటెక్నిక్ ఫెస్ట్

ప్రజాశక్తి- గుంటూరు

నల్లపాడులోని ఎంబిటిఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజిలో రెండ్రోజులపాటు నిర్వహించిన పాలిటెక్నిక్ ఫెస్ట్ శనివారం ముగిసింది. రెండో రోజు టుబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ, పారిశ్రామిక వేత్త సామినేని కోటేశ్వరరావు, సామినేని ఫణికుమార్ పాల్గొని విద్యార్థులు రూపొందిన వినూత్న ఆవిష్కరణలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. టెక్‌ఫెస్ట్‌లో ప్రాజెక్ట్‌లు ప్రదర్శించిన 113 ఆవిష్కరణలలో వివిధ విభాగల నుండి 20 ఆవిష్కరణలను ఈనెల 6, 7, 8 తేదీల్లో రాష్ట్ర స్థాయిలో జరగనున్న ప్రదర్శనకు ఎంపిక చేశారు. ఎంబిటిఎస్ విద్యార్థులు రూపొందించిన కర్షక మిత్ర ప్రాజెక్టుకు మొదటి బహుమతి, హిందూ కాలేజి విద్యార్థులు రూపొందించిన స్మార్ట్ బ్యాక్ పర్ ఉమెన్ సేఫ్టీ ప్రాజెక్టుకు ద్వితీయ బహుమతి లభించింది. రెండ్రోజుల ప్రదర్శనను సుమారు 2350 మంది పాఠశాల విద్యార్థులు సందర్శించారని ప్రిన్సిపాల్ టి.శేఖర్ తెలియజేశారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆగని రేషన్ బియ్యం అక్రమాలు

వీక్షణం

పేద ప్రజలకు సరఫరా చేస్తున్న రేషన్ బియ్యంను ఇతర రాష్ట్రాలకు, దేశాలకు ఎగుమతి చేయడంలో ప్రధాన రాజకీయ పార్టీల నాయకులతో పాటు అధికారులు కూడా కీలక పాత్ర వహిస్తున్నారు. తిలాపాపం తలా పిడికెడు అన్నట్టు రేషన్ బియ్యం అక్రమ వ్యాపారంలో ఎవరు అధికారంలో వుంటే వారు కీలక భూమిక పోషిస్తున్నారు. టిడిపి, వైసిపి ఎవరు అధికారంలో ఉంటే వారికి సహకరించడం అధికారులకు పరిపాటిగా మారింది. విజిలెన్సు అధికారులు అడపాదడపా దాడులు నిర్వహించి మొక్కుబడిగా డీలర్లపై 6ఏ కేసులు నమోదు చేస్తున్నారు. డీలర్లకు స్థానిక ఉన్న రేషన్ మాఫియాతో విబేధాలు వచ్చిన సందర్భంలో మాఫియాలోని కొంత మంది అధికారులకు సమాచారం ఇస్తుంటారు. అంతేగాని అధికార యంత్రాంగం ప్రత్యేకంగా దృష్టిపెట్టి ఆకస్మిక తనిఖీలు చేసి అక్రమాలు నిరోధించిన ఘటనలు ఉమ్మడి జిల్లాలో చాలా అరుదుగా ఉంటున్నాయి. ఉమ్మడి జిల్లాలో 14.40 లక్షల రేషన్ కార్డులు ఉండగా సగం మంది కార్డు దారులు ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం వండుకోవడం లేదు. ఎక్కువ మంది ఎండియూ వాహనదారుడికే తిరిగి ఇచ్చి డబ్బులు తీసుకుంటున్నారు. ఈవిషయం జిల్లా అధికారులకు తెలిసినా వారు చూసిచూడనట్టు వ్యవహరిస్తున్నారు. పౌరసరఫరాల శాఖ అధికారులకు వాహనదారుల నుంచి, రేషన్ మాఫీయా నుంచి నెల వారీ మామూళ్లు అందుతున్నాయన్న ఆరోపణలు ఉన్నా ప్రభుత్వం సంబంధిత శాఖ అధికారుల ఆస్తులపై ఎప్పుడూ పట్టించుకున్న పాపాన పోలేదు. అలాగే జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్లు రేషన్ సరఫరాను పర్యవేక్షించాల్సి ఉంది. వారు కూడా ఎక్కడా ఆకస్మిక తనిఖీ చేయడం లేదు. వాహనాల నుంచి బియ్యం వినియోగదారులకు అందుతున్నాయా లేదా అని పట్టించుకోవడం లేదు.ఇటీవల కాలంలో వాహనాలకు, డీలర్లకు అవసరమైన బియ్యం కన్నా అధికారులు తక్కువ సరుకు ఇస్తున్నారు. మండల స్థాయి స్టాక్ పాయింట్ల నుంచి అక్రమార్కులు నేరుగా అన్ని చెక్‌పోస్టులు దాటుకుంటూ కాకినాడ,కృష్ణపట్నం పోర్టులకు రేషన్ బియ్యం తరలించేస్తున్నారు. ఎన్నో చెక్‌పోస్టులు దాటి పోర్టుల వరకు రేషన్ బియ్యం వెళ్తుంటే పట్టించుకోని మంత్రులు, ఉన్నతాధికారులు కాకినాడ పోర్టులో సినీఫక్కిలో నానా యాగి చేయడం వెనుక రాజకీయ హంగామా తప్ప నిజంగా రేషన్ మాఫియాను అరికట్టే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదనే విమర్శలు వచ్చాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అప్పటి వరకు ఉన్న చౌకడిపో డీలర్లను మార్చేస్తున్నారు. తమకు అనుకూలమైన వారిని నియమించు కుంటున్నారు. ఇందుకు ఎటువంటి నిబంధనలు పాటించడం లేదు. కనీస విద్యార్హత, రాతపరీక్షలు కూడా నిర్వహించడం లేదు. మీరు తప్పుకోండి మేం చేసుకుంటాం అని డీలర్లను యథేశ్చగా మార్చివేస్తున్నారు. అంతేగాక కొత్తగా నియమించే వారి నుంచి అధికార పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ముడుపులు తీసుకుంటున్నారనే విమర్శలు కూడా వచ్చాయి. గుంటూరు నుంచి గుజరాత్‌కు ప్రతి నెలా బియ్యం తరలిపోతున్నాయి. తక్కువ ధరకు రేషన్ బియ్యం కొనుగోలు చేసి ఎక్కువ ధరకు వాటిని సాధారణ బియ్యంలో కలిపి ఎగుమతి చేసుకుంటున్నారు. ఇందుకోసం మిల్లుల్లో రహస్యంగా ప్రాసెసింగ్ చేస్తున్నారు. పౌరసరఫరాల శాఖతో పాటు రెవెన్యూ, పోలీసు, విజిలెన్సుతోపాటు వివిధ శాఖల అధికారులు పట్టిపట్టన్నట్టు వ్యవహరించడం వల్లే జిల్లా నుంచి పెద్ద ఎత్తున రేషన్ బియ్యం రాష్ట్రంలోని ప్రధాన పోర్టులకు తరలిపోతున్నాయి. వందల కిలో మీటర్ల దూరంలో ఉన్న పోర్టులకు వెళ్తున్నా ఒక్క చోట కూడా తనిఖీ చేసి ఆపలేకపోవడం వైసిపి ప్రభుత్వంలో మాదిరిగానే ఇప్పుడు కూడా రేషన్ బియ్యం సరఫరాలో అక్రమాలు కొనసాగు తున్నాయని తేటతెల్లం అవుతోంది.

(ఎ.వి.డి.శర్మ)

వీధి వ్యాపారులు ఆందోళన చెందవద్దు : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

వీధి వ్యాపారులకు నగరపాలక సంస్థ తరుపున పూర్తిగా అండగా ఉంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. శనివారం ఓల్డ్‌క్లబ్ రోడ్ వీధి వ్యాపారులు కార్పోరేటర్లతో కలిసి తమ సమస్యలపై కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దశల వారీగా వీధి వ్యాపారులకు వెండింగ్ జోన్లు ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేశామని, వెండింగ్ జోన్లపై అపోహలు పెట్టుకొని, ఆందోళన చెందవద్దని అన్నారు. నగరంలో రోజురోజుకీ ట్రాఫిక్ పెరుగుతుందని, అందుకు తగిన విధంగా రోడ్లు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. వీధి వ్యాపారులకు చట్టపరంగా భద్రత కల్పించేందుక వెండింగ్ జోన్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. రోడ్లమీద, డ్రైన్ల మీద వ్యాపారాలను అనుమతించడం సాధ్యం కాదని, ప్రతి ఒక్కరూ జిఎంసికి సహకరించాలని కోరారు. అలాగే తమ ప్రాంతాల్లో ఏదైనా ప్రదేశం వెండింగ్ జోన్ ఏర్పాటుకు అనుకూలంగా ఉందని తమ దృష్టికి తెచ్చినా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రవి, రంగారెడ్డి, అంబేద్కర్, ఆబిద్‌భాష, మహమూద్, వంశీ, వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులతో కలిసి కమిషనర్‌తో మాట్లాడుతున్న కార్పొరేటర్లు

48 గంటల్లో జనన, మరణ దరఖాస్తులు పరిష్కరించాలి...

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని జనన, మరణ నమోదు కేంద్రంలో ప్రజలనుండి అందే దరఖాస్తులు 48 గంటల్లో పరిష్కారం కావాలని, నెలల తరబడి పెండింగ్‌లో ఉంటే సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శనివారం జిఎంసి ప్రధాన కార్యాలయంలోని జనన మరణ నమోదు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, కొన్ని అర్జీలు నెలల తరబడి పెండింగ్ ఉండడం గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు విభాగం డేటా ఎంట్రీ ఆపరేటర్లను మరో విభాగానికి బదిలీ చేసి, కొత్త వారిని నియమించాలని మేనేజర్‌ని ఆదేశించారు. జనన మరణ నమోదు కేంద్రంలో సిబ్బంది సకాలంలో హాజరు కాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. పెండింగ్ దరఖాస్తులు రెండ్రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. పనితీరు మెరుగుపర్చుకోవాలని, నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకోక తప్పదని స్పష్టం చేశారు.

క్రిస్టియన్ భవన్‌ను సందర్శించిన కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు శివారులోని అడవి తక్కెళ్లపాడు టిడ్కో గృహాల సమీపంలో నిర్మాణంలో ఉన్న క్రిస్టియన్ భవనాన్ని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి శనివారం పరిశీలించారు. భవనం మొదటి ఫ్లోర్‌లో నిర్మాణం పూర్తి అయిన భోజన శాల, సమావేశ మందిరం, ఆఫీసు రూమ్, కారిడార్‌ను పరిశీలి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు అధికారులు భవన నిర్మాణ పురోగతిని వివరిస్తూ రెండు ఎకరాల స్థలం క్రిస్టియన్ భవన్‌కు కేటాయించడం జరిగిందని, దీనిలో 0.9 ఎకరాల్లో రూ.10 కోట్ల అంచనా వ్యయంతో మొదటిఫేజ్ నిర్మాణాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. సెల్లార్, మొదటి అంతస్తులో భోజనశాల పూర్తి అయ్యిందన్నారు. ప్రహరీ నిర్మాణం, ఆవరణ ఫ్లోరింగ్ ఏర్పాటు చేయాలని, రెండవ అంతస్తులో ప్రధాన సమావేశ మందిరాన్ని నిర్మించాల్సి వుందని కలెక్టర్‌కు తెలియజేశారు. చేపట్టాల్సిన నిర్మాణ పనులకు సంబంధించి పూర్తిస్థాయిలో నివేదిక అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో గుంటూరు ఆర్‌డిఒ కె.శ్రీనివాసరావు, గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ వెంకటేశ్వర్లు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖాధికారి మాబూ షరీఫ్, డిఈ భాను ప్రకాష్ , క్రిస్టియన్ మైనారిటీ సమన్వయకర్త పాస్టర్ ఎన్నయ్య , పాస్టర్లు ఏలీషా, ప్రకాష్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీల్లో గీతాంజలి విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఇండియన్ రోప్ స్కేపింగ్ ఫెడరేషన్ (ఐఆర్‌ఎస్‌ఎఫ్) ఆధ్వర్యంలో డిసెంబరు 1 నుంచి 3 వ తేదీ వరకు గోవా స్పోర్ట్స్ స్టేడియం జరిగిన జాతీయస్థాయి రోప్ స్కిపింగ్‌లో పోటీల్లో ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి గీతాంజలి స్కూలుకి చెందిన క్రీడాకారులు టి.హేమ శివశంకర్ ,సి.హెచ్. మోక్ష, అండర్ 10 విభాగంలో స్పీడ్ డబల్ అండర్ ఫ్రీ స్టైల్ కేటగిరిలో గోల్డ్ అండ్ సిల్వర్ మెడల్స్ సాధించినట్లు గీతాంజలి స్కూల్ కరస్పాండెంట్ రమాదేవి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారికి ఘన స్వాగతం పలికి విద్యార్థులకు సర్టిఫికెట్లు బహుమతులు అందజేసి సత్కరించారు. వ్యాయామ ఉపాధ్యాయులు పి.తిరుపతిరావును ప్రత్యేకంగా అభినందించారు.